The Chintamani.

A MONTHLY TELUGU MAGAZINE

EDITED BY N. SUBBARAU B. A. & B. L.

Vol.4.] RAJAHMUNDRY: MAY, 1895. [No. 11.

CONTENTS.

RAJAHMUNDRY:

Printed for the Proprietor at the Vivekavardhani Press.

విషయసూచిక.

THE CHINTAMANI. చింతామణి

RATES OF SUBSCRIPTION (*inclusive of Postage.*)

For one year (*in advance*) ...	Rs. 3-0-0
Single copy ...	0-4-6

For *bonafide* students and village school masters, the annual subscription, if paid in advance, is Rs2-6-0 only. In case the subscription is not paid within a month after the commencement of the year, it will be collected by V. P. P.

ADVERTIZEMENT RATES.

One page annually.	Rs.25-0-0	One page half yearly	15-0-0.
Half page ,,	,, 15-0-0.	Half page. ,,	10-0-0.
One line single insertion. . . .			0-3-0.

☞ Apply to the Manager, Chintamani, Rajahmundry.

చందానిర్ణయము. (అంచెకూలితోకూడ.)

సంవత్సరమునకు (ముందుగాచెల్లించిన) రు 3-0-0 విడిప్రతియొకటికి 0-4-9.

విద్యార్థులకును పల్లెటూరి యుపాధ్యాయులకును సంవత్సరమునకుముందుగా పంపినయెడల చందా రెండురూపాయల ఆఱణాలు మాత్రమే. చందా సంవత్సరము ప్రారంభమయిన మాసములోపల పంపనియెడల, తరువాతి సంచికను వాల్యూపేయబిలుగా పంపి సొమ్ము వసూలుచేయఁబడును. వలయువారు రాజమహేంద్రవరములో చింతామణి మేనేజరుగారికి వ్రాసికొనవలయును.

జయపుర రాజ్యము.

౧౮౬౧ వ సంవత్సరమునందు జననమొందినందున, ఈయన ప్రాయమిప్పు మూడు సంవత్సరములు ఈయన ౧౮౯౦ వ సంవత్సరమునందు తమరాజ్య ర్శింపవచ్చిన వెనుకటి రాజప్రతినిధిగారగు లాంస్డౌన్ ప్రభువుగారి పేరుపెట్టి రాజధానియందొక గొప్పవైద్యశాలను కట్టించిరి ఈదేశమునకు రాజధానియైన రమే యీ భరతఖండమునందుఁగల పురములలోనెల్ల మిక్కిలి సుందరమయిన ెప్పుదురు ఈపట్టణము చక్కఁగా విశాలములైన వీధులు తీర్చికట్టఁబడియున్నది; వీధులవెడల్పు ౧౧౧ అడుగులుండును, ప్రతివీధియందును రాళ్ళుపఱుపఁబడి ప్రక్కలను మంచిజలధారలుండును; వీధులన్నిటియందును రాత్రులు వాయుదీప ం వెలిఁగింపఁబడును ఇంతసుందరమయిన పట్టణము హిందూదేశములో మఱి కటి లేదు. ఈపట్టణముచుట్టును రాతిగోడయున్నది; మహారాజుగారికోట పట్టణము మధ్యభాగమునందున్నది. మహారాజుగారి శాస్త్రపాఠశాలలో సుమారాఱువందల ర్థులుచదువుదురు; ఈపట్టణమునందు శిల్పవిద్యాశాలయు, చిత్రవస్తుప్రదర్శనశా మొకధర్మవైద్యశాలయుఁగలవు. ఈపట్టణములోని రామనివాసారామము దేశములోఁగలయుద్యానవనములలోనెల్లమనోహరమైనది పట్టణమునకు నా మైళ్లదూరములోనున్న యొక నదిలోనుండి యావిరియంత్రసాహాయ్యముచేతగొట్టి లోనుండి మంచినీరుపట్టణమునకు తేఁబడియున్నది౧౮౯౧వ సంవత్సరమున జయ రములో ౧౬౦౦౦౦జనులుండిరి.

భరతఖండవాసులలోనెల్లను పూర్వకాలమునుండియు రాజపుత్రులు ధైర్య ర్యములచేత పేరుపొందినవారు. ఈశౌర్య మొక్క పురుషులలోమాత్రమేకాక రాజ త్రవంశమునందుపుట్టిన స్త్రీలయందు సహితము కానఁబడుచున్నది ఈయంశమును పించుటకయి కొంతకాలముక్రిందట జయపురసంస్థానమునందు నడచిన నిజమైన త్తాంతము నొకదాని నిందుదాహరించుచున్నాము—

ఢిల్లీనగరమునం దౌరంగజేబు మొగలాయి పాదుషాకాకముందు కొంతకలహము డచెను. ఆకాలమునందు జస్వంతసింగు జయపుర మహారాజుగానుండెను. ఆతని ర్య యుదయపురపు మహారాజుకూఁతురు. జస్వంతసింగునకు మొగలాయి చక్రవర్తి నలతో ఘోరయుద్ధము తటస్థించెను. ఆయుద్ధమునందు రాజపుత్రులసమానశౌర్య నుజూపి ప్రాణములకాశపడకపోరాడిరి. ఆ మహారణములో మహమ్మదీయసేనలన్ని క్కలను చుట్టుముట్టి క్రూరయుద్ధము చేయఁగా, సూర్యాస్తమయ సమయమునకు వేల రాజపుత్రసైనికులు పీనుఁగులయిపడి భూమికి బలియయివీరశయనమునొందిరి. తసింగు ధైర్యసాహసములతో శక్తివంచనలేక పోరాడియు కార్యముగానక

యాసమయమున మిగిలియున్న సేనాభటులతోను యుద్ధపరాఙ్ముఖుఁడై పట్టణమువంక మరలెను. అతఁడు పలాయితుఁడై పురివంక వచ్చుచున్నాఁడన చెవినిబడఁగానే యాతనిరాణి భర్తకెదురుపోయి యాదరించి కొనివచ్చుటకయి సఖులను బంపక యటువంటి పౌరుషహీనుఁడయిన పిఱికిపంద తనకు భర్తగానుండడని వీరాలాపములు పలుకుచు భర్త లోపలికిరాకుండ భృత్యులచేత కోటతలు వేయించెను అతఁడు ధైర్యశౌర్యములతో మహాహవముచేసి నిజసేనలు రూపుమాటచే వెనుక మరలవలసినవాఁడయ్యెనని యామె యెఱిఁగినదయ్యును దయతలఁపక, రణభీరుఁడు తనకు భర్తయు తనతండ్రికల్లుఁడును కాఁజాలఁడని పలికి ప్రాణాధికమగు మానమునే విడిచినప్పుడు ప్రాణమును విడిచినట్టేయని తనకు తెలిపేర్పుఁడని సేవకాజ్ఞాపించెను రణవిముఖుఁడైన పతి మొగముచూడనొల్లక యిట్టిస్థితిలో నామె యెడేఁమిది దినములున్నతరువాత పుట్టినింటినుండి యామెజననివచ్చి తన యల్లుపరాజయదుఃఖముపోవ మరల యుద్ధముచేసి శత్రుసంహారము చేయుటకొఱకు సేన గూర్చుకొనుటకయి పురివంక మరలెనేకాని శరీరమును రక్షించుకొనుటకయి రానమ్మఁబలుకుపలుకును రాణి స్వస్థచిత్తురాలు కాలేదు ఆహా! ఏమి యాక్షత్రియ క్షాత్రము! కీర్తికాములకు పౌరుషమిట్లుకదా యుండవలెను! ఇటువంటి మాఁసుతులయినవారును పత్నులకు పతులయినవారును వీరవ్రతము నెట్లు విడువఁగదురు? రాజపుత్రకులమునఁ బుట్టినవాఁడు రణభీరుఁడయి యింటికిపాఱిపోయివచ్చెనా భార్యగాని తల్లిగాని యట్టివానిమొగము చూడనొల్లదు. పూర్వకాలమునం దిట్టిగుణము క్షత్రియస్త్రీలలో మాత్రమేకాక బ్రాహ్మణకాంతలలోఁగూడ నుండినట్టుకనబడుచున్నది. సిద్ధిరాజువద్ద సేనానాయకుఁడుగా నుండిన (తిక్కన సోమయాజితోఁబుట్టువు) ఖడ్గతిక్కన కాటమరాజుతోడి యుద్ధమున నోడి యింటికిరాఁగ నాతనితల్లియు భార్యయుఁజేరి యతఁడు స్నానమునకు వచ్చినప్పుడాఁడువారికివలె మంచమడ్డుపెట్టి చాటున నీళ్ళను పసపుముద్దయు కుంకుమమును బెట్టిరనియు, ఇదేమ యతఁడడిగి చింతనొందఁగా నింతవఱకును మనయింట నీతల్లియు నేనును మాత్రమే యాఁడువారమయి యుంటిమిగాని యిపుడు నీతోఁగలిసి ముగ్గురాఁడువారమైతిమని భార్య యీక్రిందిపద్యము తెలుపురీతి యుత్తరమిచ్చెననియు, అందుమీఁద నతఁడు మరల యుద్ధభూమికిఁబోయి పౌరుషముచూపి దేహత్యాగము చేసెననియు, ప్రసిద్ధిగలదు—

క. పగరకువెన్నిచ్చినచో । నగరే మనయాలువేల నాయకులందున్?
ముగురాఁడవారమైతిమి । వగవేటికి జలకమాడ వచ్చినవేళన్?

పండితరాజశతకము. (౫౬౪-పుట శేషము).

క. పిలుకులలోరుల వెతలందుం; బలుకులుగారు తమ వెతలఁ; బిసినితనమ్ముం;
బాలయను శుభములు; గీర్తి నెలపి పిడుగులగల దుర్దాంతనిసాహసజ్ఞుల్ ॥౩౯॥

క, కలరు బుధులలో నచ్చపుఁ దెలివిగలుగువాక్; యతితతి, విరాగులు; స్త్రీ
యులయందో విసమగ్రకేండు; ఖలులు ధవన్నర శరీర కాకోదరముల్ ॥౪౦॥

క. చేసిన యుపకారము పోసిన పాల్గాము వోలెఁ బొట్టనిడి, మదిన్
దోసము సుశంక పీసముఁ బాసి వధింపనె, కడంగుఁ బలువ జగమునన్ ॥౪౧॥

ఉ. బట్టలనైతి మేనిపనిఁ బాండితిమాని, తలంపనే, లే
మెట్టిది, యెన్నొ పాట్లువడి, యెవ్వని చెప్పితిమట్టి పట్టు; నీ
కట్టిడియుంచునాటి, యుపకారమిదంతయు డగ్గ్రమింగపైఁ
గట్టినఁ గత్తిఁ, జెప్పుమను కార్యము నేఁడిఁక నేమియేనితోన్ ॥౪౨॥

క. ఇడుములపాలగుచుమె యని, జడిసి విసమ్ము వకుఁ ద్రాఁచు ముజట్టులఁ బోలెన్
పిడుతు సుగడు దవ్వగనె ప్పుడు టుక్కులమారి నాలి బూతులగుమిన్ ॥౪౩॥

మ. ఎది తీర్థంబని రుద్ధపాదభజనఁ; బిందేది రత్నంబు?, సి
ద్ధదమాబుద్ధి, సుశాస్త్రమేది? శ్రవప్రధ్వస్త భేదాంధకా
రదరం; బేదిసదోపకార పరమిత్రం?, బద్ధితత్త్వజ్ఞ సం
పద, ఖేదంబిడు వైరిఁ జెప్పుము? దురర్థ్యాసాఘమే నెచ్చెలీ ॥౪౪

క, సుజనులను దూది గావం, గుజనుం డేయగ్గి, యొరులగోడనెడు హాని
ర్బుజునడఁగింపఁగ, నింగిత సుజుఁ డెవ్వసికైన మెచ్చను దరంబవునే ॥౪౫॥

క. కీరితివలపున కల్లియు, నోరుపుఁజలువకు ధనంజయుండు నగరుడా
వారిజపు మొగులు దారియు నారయ సజ్జనకు గావహామతి ఖలుఁడవున్ ॥౪౬॥

మ. సుజనా? యేమిఫలంబుఁ బొంద గుణరాసుల్గూర్తుపిడ్డయ్యె; యహా;
నిజశోభార్థమె; యన్న, నా వచనమున్నికంబు గానమ్ము; మే
రు, జగన్మంపు మనోహరద్యుతిసమగ్రుల్వారినే, ఖ్రింగుచు
వృజినాత్మంతను వాసరంబు కలిబొందిన్పించు దుర్వృత్తి సేన్ ॥౪౭॥

క. ఘనమతివగునోయీ దుర్జన, నీగుణపతుపాత సంవర్ణంమే
నొనరింపఁగలనె; సుగుణఖని, నిఖిలసుజనాలి పగలుని సీయుమ ఆవమిన్ ॥౪౮॥

క, బలుబుధులయొసటువిశదత గలుగ, న్యాక్రమత్తు నోరి ఖలనీ నడ స్సీ;
గొలయొడఁ దవాఁడ, పలుకన్ వలెనే నీపాదుకత శుభంబులు దునగవే ॥౪౯॥

లి, యొలమి మెకములకు, భరితమదద్విపము శీలపాదపము చకన్
కొ తెలివిదివ్వెకు దురితాత్తుఁ జెడి యిద్ది దుష్పథ గాడ్ ॥౫౦

తే॥గీ॥ అతపరాధుల ప్రాణంబు లపహరింపఁ । బడగ తాలుపు నేరుచు పగిది, ఖలుఁడు
సాధుజనులకు మేలిడఁజాలుపనుల । కంతరాయము సేయ వలంతియగును॥౫౧॥

ఆ॥గీ॥ కమలభవుఁడు కోడె గాఁ బ్రెక్కనోటను నాల్క । నెపము చేతఁ బాము సిలిపె; నిజము
కాదయేని, దానికఱ మటుకెంతయు । మంత్రమనుజ వికృతిమహిమయుండెట్లు॥౫౨॥

క. ఒనరించితఘనకార్యముఁ । జెఁచితికదిం మనుకుంద కమలయశంబున్;
బొనరింతుమెన్నొదీనస । లనుఁగాని కాయురామలతశశుమందన్ ॥౫౩॥

క. నిరతేతరోపకృతిభా । స్వరులగు సజ్జనులమనము సంద్రము తోడన్ ।
సరిపిరివి; వచనమ్మృతము । దారం, మధురిమ; కీర్తిచ్ఛంద్రాదయుధవళిమన్ ॥

క. తనవృక్షఁ బట్టియునాపలు । కడుగంటెను; వచ్చినకల, నానని మనఁజే
సెదననికోయిలకోరిక । పడుచుడఁగ వింటనెలుక బాణము గూర్చెన్ ॥౫౫॥

కం పురుషుండతిశయి తాఢం । బరుఁడైన పేతగుణుఁడు భాసిల్లఁడుముం ॥
దగనలరు నలరు సుబురుల । గుమతనుగడు మెఱయుబూసుగుతరువుచోలెన్ ॥౫౬॥

కం సరసోష్మ, బుగదశేమి ;। సురితాత్ములు సారమినొష్మ, ద్వారసభ, పరుషా।
క్షరములు లేమిని, గృహి;విష । యరసత్యాగమున నంతరంగింబొష్వన్ ॥౫౭॥

క. అరుసుగనెఱు గునెతఁడో । పురుషుఁడుధర, నేమొ కావ్యములతత్త్వము;బం।
ధరముంబోనిడి కుసుమ । మ్ము । రసప్రుఁగిటు కెవ్వఁడెఱుఁగ బొందుఁ జతురతన్ ౫౮

క అపుర రజోబధుకఁబాం । డువర్ణఁ గంటకనిచితతను గేదఁగి,నా ।
నవిడిచి, సేవించెద వే । మిఃధంబుసఁగాని పనిసుమె కోలంబా ॥౫౯।

క. తానముఁ గూడనిరాగము,। మానము లిలుపుకొనలేని మానవపతియున్,।
దానవిహీనగజమ్ము , జ్ఞానజ్ఞనలేనియతికి సాటియనఁదగున్॥ ॥౬౦॥

క. వెలనడుఁదమంత నే మ । ర్త్యులకుఁగల సుగుణము;లితరయుక్తిని గాంచి।
యుల నెవ్వఁడుఁ కస్తూరిని । వలపించెను శపథబంధపరికలనమునన్ ? ॥౬౧॥

తే।గీ॥ ఓరి కస్తూరి గురుగర్వము డగుఁ, మెల్ల । వలపులకుమిన్నయౌ నీ మువలపువలన ।;
ధుర్గ సహఁదూఱితద్దనంమరు తన జను । కు నుసులులు దీన నే, పుచ్చికొంమువహా

మ. చెడు బుద్ధిం దొలగించు; శుభ్ర సఖుచుంజిత్త బుఁ; నోల్పాపముల్ ।
పుడిసెంటింబొనరించు; భూతదయఁ జెంపు నెండఁజేయు; న్యశః ।
బడరించు; స్సుకలిచ్చు; దోసము డచు; న్నర్ఘంబు గావించుఁ ; గూ।
ర్చెడుఁ దేవ్వనఃసుఖయింపు, సత్సఖి, మేల్సేయంగ లేదెద్దియో ॥౬

కం. నిరతేతరోపకార । త్వరితామలహృదయులైన భవ్యులపలుకుల్
పురుషించు ముదటఁగాటువ । భరితత్త్వము గనుచునుఁటు, భైష

చ॥ ఇతఁ డ్ముసునాదముల్వినఁగ నింపు, నిజస్తుతిఁ బాడఁ జుమ్మెదల్;
పడఁ జెవులు, న్నయాతిశయపాత్రము లీవనిలోని చెట్టువం
గడములు పుట్టి గ్గునవు గావఁగ లేకితరాస్యము ల్మెదల్
ప్రకటముకేఁ నాఁక వంచుకొనఁ బోలునటంచుమనిందలంచెదన్ ॥౧౫॥

గీ॥ పిసినియోగికోర్కి, పిఁగ నర్తేష్ఫ, చెడి పెకాత్మభర్తఁ జెందువాంఛ,
చిలువకోర్కెగొనము, చెవఁటికి నెయ్యంపుఁ దలపు, నరయ లేను తాత సృష్టి.

॥గీ॥ ఘనతయొల్ల వారికంటెఁ గాంచెదువారి కాంత లైన, నమ్మకమ్ము లేద;
కైరవిణులు రాజకామినుల్లఘుపాభి రామలీలలగుట ఘూమిఁగనమె ॥౧౭॥

క॥ కోరకయున్నను సుకములు; గూరుచుఁ గోరిన సుగమ్ముఁ గూర్పఁ; దఖిలసం
చారము లైన హారంప న్నేరుచు; విధికార్యఁదగులు నిగళముగలదే ॥౧౮॥

శా॥ దోర్దండద్వయకుండలీకృత లసత్కోదండచండాంబకా
వర్ధద్ధ్వస్త విపక్షమండలు సమిన్నధ్యంబునం జూచినన్
ఖర్వద్గాండివము క్త కాండవయా ఖండోజ్జ్వలత్పంజరో
త్సర్పత్ఖా డవవహ్ని బాంధవుని నేధాత్రీశుఁ డేపల్కఁడే ॥౧౯॥

చ॥ పతి కలయన్నపత్నిఁ, గమపత్నిపడు జాడలఁ బుట్టునీసును
న్నతిఁగదురోసపాలెనయునా నల కన్నులు దమ్ములున్ సుర
క్తతఁగఁ జేదు నేఁచె, కడఁక నైన లెల్లనలంకరించి రు
కృతి యహిమాంపలెల్లెపల బ్రాఁకె, జగమ్ములఁ బ్రోచుఁ గావుతన్ ॥౨౦॥

క॥ నలిసీవల్లభుఁడను దత్సులలిత కేళిం దాలసుఁడు నీ యళి, దై
వలసి ముకుంజేఁ పర స్థలము, గోడ నెవిరిరసంబసమమిపుడెంచున్ ॥౨౧॥

॥గీ॥ చాతకము దప్పిఁ గోరు జలధరంబు మూడునాలుగు చినుకులు ముంచునతఁడో
యఖిలజగమును నీట, నౌరా రఘువుల దానవీరతపొగడఁదరంబు గాదు ॥౨౨॥

గీ॥ వేఁగునఁ బాసుగొడ్డట వేఁపచెట్టు దడుపు నెవ్వఁడు తేనె నేత, నెవఁడర్చ
నమ్మెనచ్చు గంధమాల్యమ్ము, నది యందఱకు వారికది చే డె, యగును గాదె॥

॥గీ॥ గోముఖగడి పనే చేయఁ జమఁగడంక; గార్యమేమి? మహావేషఘటన చేత;
చాలఁ బాలీయనమ్మనా మేలి వెలకు నాలగంటలు పేగట్టియమ్మఁగలరె ॥౨౪॥

॥గీ॥ నరుఁడు గొనములఁ గాంచు నౌన్నత్యమెపుడు; జాతియే దైవ గాదది బ్రాంతిపాల
వెల్లిఁ బుట్టినవిసము జాబిల్లిఁ బోలె హారుఁడు దలదాల్చె నే మెడనడచెగాని ॥౨౫॥

గీ॥ ఎంతు లేరు పరీక్షకు లందుఁ గడలిఁ బుట్టు రత్నములను వెలఁబోవుఁ గొల్ల
పల్లెఁ గెంప మ్మఁ జూపినను ల్లసముని వల్లవాంగన మూఁడు గవ్వలకు విలుచు ॥౨౬॥

తే॥ గీ॥ తియ్యమామిడిపండులు దినుట మాని, । యతికఠోరమౌ గాఁగ కొను నలచుచుఁ బస
పడ్డువింధారు వేఁపపేసపనికినిలుతు । చిలుక, తెలివిదొఱఁగనించుపలుకువితగ ౨౭

చ. కమలములో మరందరసకాంక్షఁ జొరం గడసంజబ ధమా ।
భ్రమదముసన్నదేభకటపాళికి నేఁగినఁగర్ణతాళఘా ।
తములసుభంగమేకలుగుఁ దారినసంపెఁగపూవుచెంతకుఁ ।
స్ఫుద్రమతమొచెందునెచ్చటికిఁ బాఱిన, శోకమెలోకమంతటన్ ॥౨౮॥

ఉ. ఏయిలుమూంగిటంగనిన, నేతరువుఁగనుగొన్న,ఁబట్టిరో ।
తోయము గట్టుగాంచినను, దోఁచును గాకులుముకు౯లాన్చుచుం ।
గూయము మఁగర్జముల్ వగులఁ గులుక్కుచు జక్కులిపంకజాకరం ।
చేయొడ వీడకచ్చటనె తృప్తిని జెందద యంచ యద్విరా ॥౨౯॥

ఆ॥ గీ॥ అడవిపిల్లియుండమంచుఁ బుట్టుపునుంగు । దేవపూజధూపసేవకగును ।
స్థూలతరఖరాంఘ మేలోకమున నెవ్వ । రేమిపరిక్షగోరకేంగిఁ తు ॥౩౦॥

ఆ॥ గీ॥ కాకిగూఁటనుండు కోకిలబాలక, । వచ్చునంతదనుకఁ బక్షియుగళ ।
మవలనీకు లేవె? యతిరస సురసాల । తరులు నానసౌఖ్యదములు పెక్కు ॥౩౧॥

తే॥ గీ॥ పాడమదుత్తమవారణ మూర్ధమున; మ । హీంత లేశ్వరుబామిడిక మిరవుకొందు, ।
వాడరింపఁడయేనాకయజ్ఞుఁడునిను । నేర్చుము త్తెను, యెవఁడుని సేరమునఁగి ॥

క. గురిపెందపూసపేరులఁ । గురులరుణంబులగు చెంచుగుబ్బెతపిండీ ।
పురిఁదఱచు; లేరుమ్రుత్తెపు । సరకులవణిజులు, గుణజ్ఞుజనుఁడొక్కండున్ ॥౩౩॥

తే॥ గీ॥ ఓరియగసాలె? యన్యులకు మ్మలికము । గలుగుమాయలనెఱజాణ, గాఁచెదేఁ; ।
నన్నుఁబలుమాఱునగ్గినావన్నెహెచ్చఁ గాఁచఁ; బాగదుమ్ము బడునీమొగమ్మువంటె ॥

మ. కమలోత్తంస, సరోవరా, విమలముక్తావర్ణవార్బిందువీ ।
చిమనోజ్ఞా, పలుకొంగయాఱు పులవచ్చె శోభనీకేమి! స
ర్వమహీమండలనాథ మాన్యకలనిస్నానము నౌరాజహం ।
సములంబ్రోచినఁ దద్విహారములచే శ్లాఘ్యత్వముం బొందవే ॥౩౪॥

తే॥ గీ॥ అన్నిధానము మానికమతకరించుఁ; । భిల్లుశిరసావహించును వెల్లడియగు ।
దీనఁ దద్దోషమే; మణితృణముగాదు; । తృణము మణియును గాదంతెనే, నిజముగ ।

శా. నీతోనే, చను దెంచు రాత్రి యిదియు; న్నీపోలికన్ సూర్యుడుఁ ।
న్బాత్రితః కాలమునందె దిక్కులకు శోభం జేసెడిఁ; గానదెఁ ।
దో, తారుండుఁ జకోరము ల్తత వు; చంద్రా, గ్రుంకెదే? చండరు ।
గ్వ్యాత ప్రాపని నప్పగించితిని కల్వ ల్పావ్రివ నేవారికిన్ ॥౩౬॥

ఉ. లాలసమందమందగతులన్ ఘలుఘల్లని మ్రోయ నందియల్
మ్రేలు నెయారి క్రొమ్ముడులు వెన్నెలకెలంకుల వే ముహుర్ముహు
ర్లీలనటింపఁ గౌనులు చలింపఁగ ఘుర్మకణాలకాలిక
శ్రీలలరింప నక్కొలను చేరిరి రాజమరాళగామినుల్

ఉ. కూడిరి యొండొరుల్ దొరసి కుంతలకాంతులొసంగి వీడుజో
డాడిరి క్రేళ్లు నాఁబెడఁద మదాళులతోఁ దెలిదమ్మి నూళ్లి గో
రాడిరి కంతుదంతులన హస్తపుటంబుల వారిచల్లుఁ బో
రాడిరి యోలలాడిరి లతాంగులు రాగరసైకమగ్నలై.

ఉ. కోమలి యోర్తు వేఱొకతె గుబ్బచనుంగవ మిట్టులఱుఁ గే
ల్దామర నా సరోవరజలంబులు చల్లఁ దదంబు శీకర
స్తోమనిపాత మన్మొగుడ చూచి నిజోజ్జ్వలహారముక్త ము
క్తామణిశంకనొంది వెనుకందమకించు సఖీమణుల్ నగన్.

క. పద్మినులగుతమ ముందటఁ । బద్మిని వేఱొకటి కానఁ బడు బెట్లని యో
పద్మిముఖ్యపుటనా నడుపులఁ । బద్మినులనలంచిరపుడు పద్మదళాక్షుల్

గీ. సలిలసేకశైత్యపులకితకుచపాళు । లనుపమాంబువర్షి ఘనకచాళు
లగుచునంగకాంతు లంతంత వెలిఁజిమ్మఁ । గొలనువెడలి రపుడు నలినముఖులు.

మ. కొలఁకుం జెంత మెఱుంగుముత్తియపుఁ దక్కుల్ గుల్క మైఁదీఁగె లిం
పొలయన్ హారిపయోధరద్వయ లక్ష్మీనోద్దామ వేణీకలా
పలు రత్నాకరమేఖలాంచితనితంబల్ చిత్రశోభాకపో
లలు నై రింతులలంకరించుకొని యుల్లాసంబు సంధిల్లఁగన్.

క. కాంతలు సలిలక్రీడా । నంతరమున వస్త్రభూషణాన్వితలై రా
నంతట భూకాంతుఁడు శు । ద్ధాంతము ప్రాపించె వాసరాంతంబగుటన్.

మ. నరశౌర్యోన్నత నాగజిజ్జవన నానాదానపారీణ నా
గరికోక్తి ప్రియ నవ్యభోగ నయమార్గప్రౌఢ నారాయణ
స్మరణైకాగ్ర మనస్కనందిత సుధీసందోహ నమ్రావనా
దరనారీస్మరనామ సంశ్రవణమాత్రధ్వస్తవైరాహితా.

శా. విధుకల్పద్రుమకల్పదాన ముదితోర్వీదేవతాచక్ర చ
క్రధరారాధనదక్షదక్షరిపు వీక్షాపావకాక్షేపకా
భ్యధికౌజఃపరిపాకపాక దమనస్పర్ధాఘసౌభాగ్య భా
గ్యధురాబంధుర బంధురక్షణ తితిక్షాజాగరూకేక్షణా.

మ. మనువంశోత్తమ మత్తవారణ ఘటాహృద్యధ్వటానీక ని
స్వనహేలా బధిరీకృతాఖిలదిశాస్తంబే రమోదీర్ణ క
ర్ణనయజ్ఞాచినకొట్లఘర్మవర నానారాజ్యధారేయ కం
దనవోలీముఖ దుర్గరక్షణ చణోదగ్రప్రతాపోదయా.

గద్య. ఇది శ్రీమదొంటిమిట్ట రఘువీరశతక నిర్మాణకర్మఠ జగదేకఖ్యాతిధుర్యాయ్యల రాజు తిప్పయమనీషి పర్వతాభిధానపౌత్రాక ప్రయార్యపుత్ర పరిశీలితసమిద్ధ రామానుజమతసిద్ధాంత మర్మమున్మడి వరదాచార్యకటాక్షవీక్షాపాత్రహృదయ పద్మాధిష్ఠిత శ్రీరామభద్ర రామభద్రకవిప్రణీతంబయిన రామాభ్యుదయ మహాప్రబంధంబునందుఁ బ్రథమాశ్వాసము.

ద్వితీయాశ్వాసము.

క. శ్రీరమ్య సదనమదనా । కారమహోదార నిర్వికార రిపుత్యా
దార కిరీటాంకితమం । జీరా గొబ్బూరి నారసింహనృపాలా.

వ. అవధరింపుము తదనంతర కథావిధానం బెట్టిదనిన.

క. ఆరాత్రిగడపి విభుఁడు ది । నారంభక్రియలఁదీర్చి యానతరిపుకో
టీరస్థగిత ఘృణిమణి । నీరాజిత రాజితాంఘ్రి నీరేజుండై.

మ. ఒకచక్కన్ నిరవద్యహృద్యకవితా సూక్తిప్రసంగంబు లొం
డొకచోఁదార్కిక తర్కశాస్త్ర బహుధా యుక్త్యుక్తివాదంబు లొ
క్కకడన్ వైణికపాణి కంజముఖరైక శ్రావ్య వీణావరం
బొకటన్ ఘూర్ణిలఁదీవినాదశరథుం డొడ్డోలగంబుండఁగన్.

మ. పులిగోరుల్ పెరతేనె కస్తురి మెకంబుల్ ఫస్గుజవ్వాజి పి
ల్లులు గోరోచనమిఱ్ఱులున్ బికిలిప్రూలున్ జల్లులున్ మాపిసం
డులుఁ గుంచెల్లరు జాఅపప్పు సెలవిండ్లున్ బారవాతంపక
ట్టులుఁగై కానుకలిచ్చి బోయదొరబిడ్డల్ గాంచిరాభూవిభున్.

గీ. కాంచి సాగిలఁబడిమ్రొక్కికడను జంకఁ । జేతులిడి నిల్చిరందఱు చెంచుజోదు
లందుఁ జావడిసంచు గన్నట్టినిట్ట । మాటనేర్పరి యిట్లను మనుజపతికి.

క. మ్రొక్కెదము సామినీదయ । నెక్కడనుం బ్రొద్దుపొడుచు టెఱుఁగకనీవే
దిక్కనియుందుము దాయలు । గ్రక్కిలన్ గడుపుచల్లగదలకయుండన్.

క. పసుచులు పైపలుమేనున్ । బడివాయక వేఁటతోఁటపనులను మీపెం
బడిఁదిరుగుచు గీములనే । యిడుమలులేకుండ నుందుమేయెడలందున్.

క. అవసరమక్కఱలం గై । దువకర్జములందు వేఁటతోఁటలయందున్
దవ్వులైనపాతలెంకల । మవ్వుటకు మున్నుఁజూడు మోపినపుడెపుడైనన్

గీ. కాన వేడుకచూతువు గాని దేవ । వేఁట వెడలంగరాదె మామాటమీఁదఁ
జెలఁగి మూఁడింటి నేర్పును జేసి సూటి । నీవు చూచినఁ జాలునన్నింటిఫలము.

క. అదిగాక దేవ వేఁటకు । నదనుంబడనైన దిప్పుడడవులఁ బందుల్
కదుపులుకదుపులుగొనిచనుఁ । బాదలీఁగుచుఁ జొప్పఁ దెలిసి పారిగొనవచ్చున్.

క. దేవరదయ్యాలకునై । కావించినతోఁటదొడ్లు కలఁచుం బందుల్
రేవగలు చేలచెట్లన్ । గావలిపజ్జఁదొడఁగిపులులు కసివెసమెసవున్.

క. పసిగొనుచు మేయవచ్చిన । పసిగొనుచుం గోలుపులులు బలిసెన్ నృప నీ
యసియాడు సేనియచ్చట । నసియాడం దఱుచు వెఱచు నఱచుం బఱచున్.

వ. మఱియును.

చ. కలదొకకాన దేవ సరిగానఁ దదుగ్రమహావరాహకో
టులకును దల్లతాగృహకుడుంగములన్ దళుకొత్తు తేఁటి దా
టులకుఁ దదీయచందనపటోల తమాల రసాలవృక్షవా
టులకుఁ దదంతరస్థ సకుటుంబవనాటుల కెల్లచోటులన్.

క. ఓడక చిఱుపులిమొత్తము । నేడిక పొట్టేళ్లరీతి నెదిరినిరూఢిన్
క్రీడింతు రెక్కియాడుచుఁ । జూడంగల యచటి చెంచు చుంచుంగొమరుల్.

ఉ. హాళిఁ గురంగపాళి శరభాళి సదల్చి కదల్చి కేసరి
శ్రీలఁ దృణీకరించి చమరిం బులినమ్ములనొత్తి మత్తకుం
డాల ఘటోపకార కలనందగియుంటఁ జరింతురెంతకుం
జాలరు వీరవిభ్రమరసంబు లెసంగ మిటారిబోయతల్.

ఉ. నావుడు వానివాక్యరచనల్ విని ధర్మమయుగ్రజంతుశి
క్షావిధియంచు వేఁటఁ జనఁ గాంక్షమెయిన్ ధనురస్త్రశస్త్రలీ
లావిధివేత్తలన్ మృగయులన్ జనుదేరఁగఁ జాటఁబంచి ధా
త్రీవిభుఁ డానిశీధి నిమరించి నిశాంతమునందు వెల్వడన్.

చ. సమధికహర్షమెచ్చ నొకసాహిణి దెచ్చె జయావహప్రశ
స్తిమదనిలత్వరాతిశయజిత్వరగత్వరతాలఘుత్వరాం
గము సముదీర్ణసన్నహన క్రమతరాంగము చిత్రచారు చం
క్రమణవిధావధీరిత కురంగము నొక్క తురంగమున్ వెసన్.

ఉ. చక్కనిమోముమట్టు మణిశాలిఖలీనము మేలుజాళువా
పక్కెరపీలికుచ్చులిరుప్రక్కలనెక్కిడి చేర్చుసింగిణుల్
చొక్కపుడాలుఁగ్రొమ్మవయు శోభిలునొక్కహయంబునెక్కి రా
జొక్కటనేగెఁ గొల్చిమృగయుల్ చన హింకృతిసల్పఁగంచుకుల్.
మ బిగుసట్టుళ్ళమరించి వేఁటకు భటుల్ పేర్వేరసంకించి ము
ద్దుగఁబిల్వన్ మురియున్ బయల్ పసిగొనున్ దూఁటున్ వెసల్నిక్కి నీ
లిగి కాల్ద్రిప్పునెలుంగిడున్ జెవికవల్ త్రిక్కించు మైత్రాఁకుఁ బొ
ల్పుగడల్గొల్పుచుఁ బోవు దిస్సమొలవేల్పుందత్తరల్ మెత్తమై.
మ. వలబుంబోనులు చిక్కుముల్బలుములుం వాకట్టుచుంమ త్తైరల్
సెలగట్లుత్తలవిండ్లు నమ్ములపొదుల్ చేకత్తులుం బల్లియం
బులు పందీటెలు నీలిడట్లు పిడియంబుల్పాని లీలన్ బళ్యం
ఖలవృత్తిన్ దొరవేఁటకాండ్రు గొలువంగా వచ్చె రాజన్యునిన్.
గీ. భైరవునకశ్వరూఢి చొప్పడినఁదమకు । నశ్వశబ్దార్థసర్థ్య హైన్యంబుచనునె
యనుచు హయముల నూటికినాక్రమించుఁ । గనకపాశాన్వితోన్నత శునకతతులు.
సీ. పులిపులిగాఁగఁ బెబ్బులిపిండునాకనాఁడు చెదరఁగానూఁకెను నాచేత్రయూఁకె
జముదాడిగెల్చె నాజముదాడియల్పమే సింగంపుమిత్తి నాచేతికత్తి
యనిఁబోవుటెట్లు నాయనిఁబోవు మెకములఁ జెంచు నాయమ్ము నాచిలుకుటమ్ము
గులగులల్ గానేనుఁగులఁ దలంగఁగఁ జేసె చిక్కించుకొంకినాచేతివంకి
యనుచువీరానులాపంబులాడవినుచు
ననుచుమదిఁబజ్జక్కరఘుఁ డొయ్యఁజనుచుఁ గాంచె
నిసుముచల్లినరాలని బిసమహాస్త
కరనితాంతదురంత భీకరవనంబు.
సీ. సింహనఖాంకుర చ్ఛిన్నవారణకుంభ జనితముక్తాఫలశర్కరిలము
సమదసూకర పరస్పరభీకరాఘాత శిథిలదంష్ట్రాచూర్ణసికతిలంబు
గంధసింధురఘటా కటకటాహస్రవద్బంధురదానాంబు పంకిలంబు
దవగంధవహబంధుదహ్యమానానేక కౌశికాగురుధూప గంధిలంబు
పృథులపక్షస్వరోద్గీతభిల్లపల్ల । వాధరాగీతికాకర్ణనాతి భీతి
..రవశాత్మపటీరకోటరకుటీర । లీనఫణియగు నక్కాననకాననమ్యె.
క. ఆకాంతారముచేరె ధ । రాకాంతుఁడు నిజభుజాపరాక్రమసంప
ద్భీకరసేనాహళహళి । కాకోలాహలరవంబు కడలుకొనంగన్.

మ. క్షితిపాలాగ్రణి చేర ఘూర్ణిలఁగఁజొచ్చెం గాననంబెల్ల టుం
కృతిమచ్చాప కిరాతజాతములతో గేహాంతరభ్రాంత ఘీం
కృతి మత్కోలకులంబు హుంకృతి మదద్రీంద్రోగ్రసింహంబు ఝాం
కృతి మత్క్రూరతరక్షుకంబున గుహల్ ఖేలచ్చమూక్షుబ్ధమై.

వ. అయ్యవసరంబున నారాచ మేటి తానునాఖేటసమయ సముచిత సన్నాహసంపన్నుం డగుచు నచ్చట.

సీ. ఓదగుల్ ద్రవ్వించి యుగలొడ్డనియమించి యివ్వలవ్వలవల లిడఁగఁబంచి
యడుగులెత్తించి చొప్పడజాడ వేయించి యాయాయిటెంకిప ట్లరయఁబంచి
పోఁగువారించి గొబ్బునఁ జోఁపు పెట్టించి కొండలేఁజిగురాకు గూండ్లనించి
యక్కడక్కడఁ ద్రోవ లరికట్టఁ జెప్పించి వాకట్టుగట్టించి వైపులెంచి
యెచ్చరికమించి తెరవేఁటయెద్దువేఁట । గంటువేఁటయుఁ మొదలుగాఁగలుగు వేఁట
లెన్నిగలవన్ని యుఘటించి యన్నరేంద్రుఁ । డుగ్రమృగభంజనక్రియోద్యుక్తుఁ డయ్యెం.

క. తారాజచంద్రుఁ డగుటకు । సారంగముఁ బట్టఁగదియు శార్దూలంబున్
గారించి రాజశేఖరుఁ । డైరూఢివహించెఁ గాన నవ్విభుఁ డచటన్.

క. నృపవరుఁడు నిజగజాంఘ్రి । వ్యపగతమృగతతులఁ గాంచి యలసర్వం హా
స్తిపదేమగ్నంబను పలు । కపుడు వనిన్ సార్థమయ్యెనని హర్షించెన్.

ఉ. భల్లతరక్షుసింహమృగపఙ్క్తులఁ ద్రుంపఁగఁ గొండ బాత్మ పెం
ఫుల్లసిలంగఁ బాల్పడిరి యొక్కొకరంతటు నొక్కవంచకం
బల్లన పొంచి పోగదిమి రందొకకొండఁబు నక్కఁగన్న వాఁ
డెల్లను వేఁటకాఁడనుట యొట్టిదయంచు నగె న్నరేంద్రుఁడున్.

క. ఇలఁదమ కేసరి కేసరి । యలఘుపరాక్రమునిరూఢినని యుద్భటులై
యెలుఁగులఁ బోవఁగనీయక । యలుఁగులపాలాడిరప్డు డవ్వీరభటుల్.

చ. నరవరచాపముక్త మయి నాటక కాచె సమీపవర్తియా
హరిణముఁ గూడియున్న ప్రణయంబున దవ్వులఁ బ్రుండరీకమున్.
బొరిగొనెఁ బక్షపాతగతిఁ బొంది తమత్పలరాగయోగ వై
ఖరి దగ నర్ధచంద్ర విశిఖంబు సమస్తజనాద్భుతంబుగన్.

క. కాసరికేసరికిరికరి । శాసనచణుఁ డగుచు ని
గ్రాసోన్ముఖబహుముఖహరి ।

గాసిలకుండఁగుండ నుదకంబులముంపఁగ నాథరావరా
గ్రేసరుఁడేసె నాధ్వనికరిధ్వనియంచు విచారశూన్యుఁడై.

క. కుంభధ్వనివిని యేసెన్ । గుంభిధ్వనియని విభుండు గురుభక్తునయో
యంభములుముంపఁగా నేఁబో । కుంభజశబ్దము వివేకగుణవిధ్వంబున్.

క. ఆతఱినాకర్ణించెఁబు । తాతనవిభునిభుఁడు పఙ్క్తిరథుఁడు నిజాస్త్రా
ఘాతముఁ గనుముచికొమరుని । హాతాతాయన్న యున్నతార్తరవంబున్.

క. విని యనివారితరయమునఁ । జని జనితనితాంతనిశిత శరవేదను న
న్మునితనయచంద్రమునిగని । కనికరమునఁ బాపభయము గనికొనమదిలోన్.

చ. ప్రమదమెలర్ప నుగ్రమృగబాధహరింపఁగ వేఁటనై నర
ణ్యమునకురానఘుంబాదవెనక్కట ధర్మముచాలుఁగుక్కఁ బ
ట్టుమనుటయెంచి పిల్లటుతటుక్కన ధారుణివైచి సారమే
యముల మరల్పఁబంచె మృగయాక్రియమాని విభుండుఖిన్నుఁడై.

ఉ. అన్నమునీంద్రపుత్ర మృగయాక్రియ యింతకుఁదెచ్చెనన్ను ము
న్నెన్నిటనోమికాంచిరో సమిద్ధతపఃఫలసారమైన యు
ద్యన్నయశీలునిన్నుఁ దలిదండ్రులు వారెటనున్నవారొ యీ
కన్నడచూడఁబాలయితిఁగా విధి నేవిధి దూఱనేరుతున్.

గీ. ఎచటనున్నారు తలిదండ్రు లెవ్వరీవు । వచ్చితిటకేల యిప్పుడీవారి నారి
దప్పిఁ దప్పింపనాకొన్నా తప్పనైది । చూపుమొకత్రోవ పాపనిష్ఠునకునాకు.

క. నావుడు జననీజనకుల । యావాసము తజ్జరాభరాయాస పిపా
సావస్థ వారికొఱకై । తావచ్చుట యాత్మవర్ణధర్మముఁ దెలిపెన్.

తెలిపి మఱియును.

కృతపుణ్యాపాపఫలములు । వితథములై చనునె యనుభవింపకయేలా
మతినాకువగవమును మ । త్పితృజనుల పిపాసమాన్పు పృథుతరకీర్తిన్.

నుమునిసూతిసూక్తి విని యాత్మఁగలంగి దురంతచింత నా
ఁగొనిపోయి వారిఁదలిదండ్రుల నూరెలగప్పి యజ్ఞతన్
[illegible] మి విధంబున నిటుఁ దదీయదాహ మా
[illegible] ఁపు వెకల్చె నెవ్వగన్.
[illegible] శుకర్ణ [illegible] బగు చా

ఉ. నేనపరాధి నీచుఁడను నింద్యుఁడ నీతివివేకశూన్యతా
ధీనమనస్కుఁడన్ జడమతిన్ గలుషాత్ముఁడ నిగ్రహార్హుఁడన్
గాని యనుగ్రహార్హుఁడను గాను తపోధన యాజ్ఞ పెట్టుకొ
మ్మా ననుఁ గ్రూరకర్ము నని మౌనిపదంబుల వ్రాలిపల్కినన్.

క. అట విని మునిదంపతు లని । రటవినిఁ బర్ణాంబుభోక్తలగు తాపసులన్
గటకటనొంతురె నృపులు । త్కటకటకాధిపులు లేరె గర్వాఖర్వుల్.

క. సూనుఁ దెగటార్చి మమ్ము న । సూనులఁ జేసితివి యిట్టిసూక్తులు చాలున్
హీనులకు ములుకులయినవి । పోనీవున్ బుత్రశోకమున మారీతిన్.

ఉ. భానుకులప్రసూతులు కృపాపరులంట యవధ్యహింసకున్
బూనని పుణ్యులంట గుణభూషణులంట యథాపరాధ దం
డానుపమాన శౌర్యనిధులంట మునిప్రియులంట నేఁడ యో
కానకకన్న మాసుతుఁ బొకారిచి యిన్నియు మిథ్య[illegible]

మ. మునిజీవాతువు లబ్జబంధుకులసంభూతుల్ నయోపేతు ల
త్యనుకంపాపరులంచు నమ్మితిమి గాక య్యోజిఘాంసన్ గిరా
తుని చందంబున నొంచితీవన పరాధున్ సాధుమత్పుత్రుఁ బం
డెనకోర్కుల్ ఫలియించెనే విశిఖపాండిత్యంబు నీకింతటన్.

వ. అని పలవరించి విరించిఁ గుఱించి దూఱిదూఱి యామ్రేడితోదీరిత నిజకుమార గుణకథనంబగు మౌనిమిథునంబు పంచత్వంబునొందినం గనుంగొని మూర్ఛిల్లి లేచి యుల్లంబు దల్లడిల్లఁ జెల్లువగల వగచి యథావిధిఁ దదీయాగ్ని సంస్కార విధులు నిర్వర్తించి పుత్రసంతానకారణంబగు తాపసశాపం బమోఘంబని యంతరంగంబున శోకంబు లెక్కింపక పరమసంతోషభరమగ్నుండయి మరలిపోవుచు నలరి మఱియు వేఁటాడుచుం జనియె నిర్విధంబున.

గీ. నాయెదుట మీకు భూమిభృన్నామమూనఁ । జెల్లునేయని పండ్లుడుల్చె నాయనంగ
గిరిగుహాముఖ చండకేసరులు వెడలఁ । జెండెఁ గడికండలు గన్నపాఖండలుండు.

గీ. పంచముఖసంజ్ఞ పార్వతీపతికిఁ గాక । హరియను శుభాహ్వయంబు శ్రీహరికిఁ గాక
యిట్టితెఱవోరమెకముల కేలయనుచుఁ । గనలి యుగ్రములైన సింగములఁ గెడపె.

క. ఉరుసింహనాదకదళీ । కరిగంధర్వాచ్ఛభల్ల ఖడ్గోద్ధురమై
చరముక్రియ దొరయ నానృప । వరుఁడు మహాఖేటకరుఁడు వనముగలంచెన్.

సీ. కల్వపూ నెచ్చెలి కానియంకస్థితి రంజిల్లు శశకిశోరంబు దక్కఁ

రేవెలుంగులతాల్పు దేవేరియగుదుర్గ కెకిరింతయై మించు మెకముదక్కఁ
దనవంగడంపుఁ బెద్దకనుంగుఁ బట్టియై జమునిబులాయరాజంబుదక్క
నితరదృగ్గోచరమృగంబులెన్నిగలిగె । నన్నిమృగములఁ బట్టమాస్ప యన్నరేంద్రుఁ
డాత్మధనురస్త్రపాండిత్యమతిశయిల్లఁ । బ్రబలెమృగయలు పొగడఁబోర్వలముకలిమి.

మ. శరసైకద్విరదక్షతాంకధరయుక్ సంకీర్ణభృంగాలకో
త్కరయుక్ విశ్లథపత్రవల్లియుఁగనత్కాష్ఠార్ధచంద్రప్రసూ
నరసస్వేదయునై వనావనిరతాంతక్లాంతకాంతాకృతిన్
దరహై బిత్తరమై దలర్చెమృగయాంతంబందు నందంబుగన్.

వ. అంతే.

క. మృగయాక్రియమానివడిన్ । మగిడి యయోధ్యాపురిక్షమారాజ్యరమా
[illegible]ణమహిమ నానృపమణి । విగతాఘుఁడువిభుఁడు పెక్కువేలేండ్లుండెన్.

[illegible] స్వారాజ్యసామ్రాజ్య భోగానుభవ విభవయుక్తుండయ్యు
గతంబున.

[illegible]రాజ్యశ్రీలం । భూస్తుతగన నేమిఫల మపుత్రస్యగతి
ర్నాస్తియని పలుకుగాదె స । మస్తాగమచయమనుచు మదిఁదలఁపోయున్.

క. చింతితఫలదాయకము ని । రంతరసుమనోమనోహరమునగు నాహో
యెంతటివారికినాత్మజ । సంతానము సన్నిధానసంతానముగా.

క. ధాత్రిన్ బున్నామ్నో నరక । త్త్రాయత ఇతియనంగఁగలిగిన తాదృ
క్పుత్రునిగాంచుటయకదా । గాత్రంబూనుటకుఫలము గణుతింపఁగన్.

ఉ. ఎంతఁగొఱంత సంతతివిహీనుని జన్మమువమ్ముగాఁ బలం
బందగు సజ్జనంబు ప్రమపత్యము ముక్తినిధానలబ్ధికిన్
గందళివంశవల్లికి నఖర్వజరాభరవేళయూఁతగా
నందనయున్నితాంతనయు నాకిఁక నెన్నఁడుగాంచఁగల్గునో.

ఉ. నీరవిమండలంబయిన నింగియు దక్షిణలేనియాగ మం
భోరుహశూన్యమైనజలమున్ ధ్వనిచాలనికావ్యమున్ సదా
చారముఁబాయుబ్రాహ్మ్యము నశాంతితపంబు నపత్యదూర సం
సారము నొక్కతీరని విచారము సేయువిభుండు వేమఱున్.

[illegible]నేలచాలఁగ । నీనేలతనూజరహిత హితసామ్రాజ్యం

నీతికథామంజరి.



కోడి, నక్క.

ఒకకోడిపుంజు చెట్టునొక్క మీఁదికొమ్మమీఁదఁ గూరుచుండికూయుచుండఁగా దానికంఠస్వరము విని యాహారసంపాదనము నిమిత్తము చేరువను చెరలాడుచున్న నక్కయొక్కటి యక్కడకువచ్చి, కోడి తానందుకోలేని యెత్తుకొమ్మమీఁదనుండుట చూచి దానిని మాయచేసి క్రిందికిరప్పింపఁ దలఁచుకొని చెట్టుచేరువకుఁబోయి "ఓమిత్రమా! చిరకాలమునకు నేఁడు నిన్నుఁ జూడఁగలుగు భాగ్యము నాకు సంభవించినది. అయినను నీవిప్పుడసందర్భపు స్థలమునందుండుటచేత నీవంటి ప్రాణమిత్రుని తనివితీఱ కౌఁగిలించుకొని స్పర్శసుఖమనుభవించు పుణ్యము నాకు లభింపకున్నది. కాఁబట్టి నీవొక్కసారి చెట్టుదిగివచ్చి క్షణకాలము నాకు నీ గాఢాలింగనమిమ్ము" అని పిలిచెను. "చెలికాఁడా! మిత్రసందర్శనముచేత నాకన్నులిప్పుడు కృతార్థములయినవి. నామీఁద నీకు మనసులో నెంతప్రేమయున్నదో నేనెఱుఁగనివాఁడనుగాను. అయినను నేనిప్పుడు నీమాటవిని క్రిందికి దిగిరాఁజాలను. కడుపులో లేనిప్రేమ కౌఁగిలించుకొన్న రాదుగదా! నామీఁది నిర్హేతుక కటాక్షముచేత నీవొకవేళ నన్ను విడిచిపెట్టినను తక్కినజంతువులు విడిచిపెట్టునా?" అని కోడియుత్తరమిచ్చెను. "మిత్రుఁడా! నీవటువంటిసందేహము పెట్టుకోవలసినపనిలేదు. భయపడక క్రిందికి దిగిరా. సమస్త మృగములును పక్షులును తమతమ సహజమయిన జాతివైరమును విడిచి యిఁకముందన్యోన్య మైత్రిపూని యొకరికొకరు హానిచేసికొనక సోదరభావమువహించి క్షీరోదక న్యాయమున

సుఖముగా బ్రతుకవలయుననియు, ఎవ్వఁడేయిన నీనియమ మణుమాత్ర మతిక్రమించి యేజంతువునకైనను గొంచెము బాధకలుగఁజేసిన పక్షమున నట్టి పాపాత్ముఁడు క్రూర శిక్షలకు గుఱికావలసినదనియు, జంతువులలో కొంతకాలముక్రిందట జరగిన సంధివార్త యిన్నిసారులు సమస్తాటవులలోను ఘోషింపఁబడినను నీవింకను విననేవినలేదా? ఏమి యీ యాశ్చర్యము!" అని ముక్కుమీఁద వ్రేలువేసికొని యద్భుతపడఁజొచ్చెను. ఈ మాటలయందంతగా నాదరముంచక యప్పుడు కోడి తలయెత్తి దూరమున నేదో వింతజంతువు కనఁబడుచున్నట్లు ముందువంకచూడ మొదలుపెట్టెను. ఆనక్క దాని యాకారవికారము కనిపెట్టి "మిత్రుఁడా! ఏల నీవావంకనంత శ్రద్ధతోఁ జూచుచున్నావు? అక్కడ నేమి కనఁబడుచున్నది?" అని యడిగెను. "మఱేమియులేదు. ఆపయినుండి మనవైపునకుఁగొన్ని వేఁటకుక్కలుమాత్రము పరుగెత్తుకొనివచ్చుచున్నవి." అని కోడి యుత్తరముచెప్పెను. ఆమాటలు చెవినిబడఁగానే గుండెలు తటతట కొట్టుకొనఁగా నక్క "మిత్రుఁడా! ఇఁక నాకు సెలవిచ్చిపంపుము. అర్ధనిముషమును నేనిందు నిలువఁగూడదు" అని ప్రయాణమయ్యెను. "మిత్రుఁడా! తొందరపడఁబోకు. సమస్తజంతువులును జాతివైరము మానియున్న యీ సంధిసమయములో నీవు కుక్కలకు భయపడవలసినపని లేదుగదా? అవి మనయొద్దకు రానిమ్ము. అప్పుడు మీ యుభయులయొక్కయు సమావేశసౌఖ్యము చూచినతరువాత నేనుకూడ చెట్టుదిగివచ్చి నీయభీష్టము తీర్చెదను. అందాఁక నిందు నిర్భయముగా నిలువుము." అని కోడివేఁడుకొనెను. "నిలువను. ఈనడవిలో చాటించిన సంధివార్త యింకను కుక్కలచెవులకు చేరినదో లేదో యెవ్వరెఱుఁగుదురు?" అని నక్క యక్కడ నిలువక పరుగెత్తెను.

గీ. వగలకును మాయలకుఁ బేరుపడినవారు
క్షేమమరయుచు మనమీఁదఁ బ్రేమమెంతొ
కలిగినట్లుగఁ దియ్యని పలుకులాడు
చున్నను దదుక్తి లెదనమ్మకుండవలయు.

వనదేవత, మర్కటము.

పిల్లలలోనెల్లను మిక్కిలి చక్కనిపిల్లను దెచ్చిచూపిన తల్లికి గొప్ప బహుమాన మిచ్చెదనని పూర్వమొకసారి వనదేవత వనములోఁగల మృగములలోనెల్లను జాటఁబంపెను. ఆఘోషమువిని యనేకమృగములు తమతమ శిశువులను దీసికొనివచ్చుచుండఁగా నన్నిటికంటెను ముందుగాకోఁతియొకటి చప్పిడిదౌడలును చితుకముక్కును

బట్టతలయుఁ గల కురూపియైన తన శిశువును మాతృవాత్సల్యముతోఁ దీసికొనివచ్చి వనదేవత ముం... బెట్టి, అసమాన సౌందర్యముగల పిల్లను దెచ్చిన తల్లికిచ్చెదన ఘోషించిన బహుమానము న్యాయముగా తనకొక్కతెకే రావలసినదనియు నవి చేసికొనె ఆమాటలు విని యప్పుడక్కడనున్న మృగములన్నియు పక్కున నవ్వెను. అ పయిని కోఁతి సమస్తజంతువులను రోషముతోఁ జూచి "ఓ మృగములారా! మీ యూరక నవ్వెదరు? ఈ వనదేవత నాకొడుకు సౌందర్యమునకు మెచ్చి బహు మిచ్చినను ఇయ్యకపోయినను నాకు చింతలేదు. తల్లినైన నాదృష్టికీ శిశువు నిస్సం ముగా లోకములోని శిశువులలో నెల్లను మిక్కిలి చక్కనిదిగాఁ గనఁబడుచున్న అని చెప్పెను.

గీ. ఆత్మదృష్టిచేతఁ గురూపులంచు నెంచి
పరులబిడ్డలఁ బరిహసింపంగరాదు.
తల్లిదృష్టి కింపుగనుండుఁ దనదుబిడ్డ;
కాకిపిల్ల కాకికి ముద్దుగాదె యెపుడు?



గాడిద, కోడి సింహము.

ఒకగాడిదయు కోడియు నొకచో ... సింహ—
వైపునకు వచ్చుచుండెను. ఆసింహము క...
కూయనారంభించెను. స్వభావముచేత సర్వదా
ముగా నుండుటనుబట్టి సింహ మాకూఁత చె...

రుగెత్తఁజొచ్చెను. అక్కడనున్న గాడిద యప్పుడు తన యాకారమునుజూచియే యపడి పాఱిపోవుచున్నదని భావించి పాఱిపోవుచున్న సింహమును మఱింతదూరము ఱఁద్రోలి తోడిజంతువులకు తన పౌరుషము చూపవలసిన సమయమిప్పుడు తట చినదని తలఁచుకొని కోడికూఁత వినఁబడుచున్నంతదూరము దానివెంటఁ బరు ను. కోడికూఁత చెవినిబడుట మానఁగానే భయముతీఱి సింహము వెనుక తిరిగి చి తన్నుఁ దఱుముకొనివచ్చుచున్న గాడిదమీఁదఁబడి దానిని పట్టుకొనెను. అప్ప గాడిద "నాస్వభావమును నేనెఱిఁగియుండియు లోపలలేని పౌరుషమును పయికి ంచి సాటిజంతువులవద్ద మెప్పుపొందవలెనన్న బుద్ధిహీనతచేత సురక్షితస్థలమును విడిచి త్యుముఖమునకుఁ బరుగెత్తుకొనివచ్చి నిష్కారణముగా ప్రాణములు పోఁగొట్టు చున్నానుగదా?" అని తనలో తాననుకొనుచు సింహముచేత భక్షింపఁబడెను.

గీ. లేశమును ధైర్యవీర్యముల్ లేనివారు
పయికిఁగలవారివలె నటింపంగనెంచి
యధికులొద్ద ననర్థకార్యములుచేసి
కష్టములు తెచ్చుకొందు రకారణంబ.

తండ్రీ, ఇద్దఱు కొమార్తెలు.

ఒక కాపువాని ంతులుగలరు. అతఁడు వారిలో నొకతెను
ని, ఒకతె నిటుకలవ్యాపారముచేయువానికిని, ఇచ్చి వివాహ
ఱు కూఁతులును తమ భర్తలతోఁగలిసి సుఖముగా కాపురము
, తండ్రియొకనాఁడు వారినిజూచుటకయి పోయి కాలస్థితి యెట్లు
రించి వారివిషయమునఁ దానుజేయవలసినదేమైననున్నదాయని యడిగెను.
వ్యవసాయము చేయుచున్నవానికిభార్యయైన పెద్దకూఁతురు "నాయనా!
ండలు హెచ్చుగనుండుటచేత మాపొలములోని పయిరెండఁబాఱుచున్నది. శీఘ్ర
ముగాఁ గొన్నివర్షములు కురిసినబాగుండ ను. కాఁబట్టి వెంటనే వానలు కురిపింపుమని
నీవు దేవుని ప్రార్థింపుము." రెను. ఇటుకలవ్యాపారము చేయువానికి
కలెక్కువగానుండుటచేత మా యిటుకలు
లెము మాయిటుకలెండుపఱుపను మంచి
బట్టి వెంటనే వానలు కురిపింపకుండుమని నీవు
గెను. అప్పుడతఁడా చిన్నకొమారితనుజూచి

"అమ్మా! నీవు వానలుకురియకుండునట్లు ప్రార్థింపుమనుచున్నావు. నీయక్కగారు వానలు కురియునట్లు ప్రార్థింపుమనుచున్నది. ఇట్లు పరస్పర విరుద్ధములయిన కోరికలు కోరుచున్న మీ యిరువురిలో నేనెవ్వరికోరికను మన్నింతును?" అని యడిగెను.

గీ. స్వప్రయోజనమునుబట్టి సర్వజనులు
వాంఛచేయుదు రాత్మలాభంబె యెపుడు.
సర్వసముఁడైన దేవుఁడో సకలజనుల
క్షేమమారసి తగినట్లు క్షేమమిచ్చు.



గాడిద, దానినీడ.

ఇద్దఱు బాటసారులొకయూరికిఁ బ్రయాణమయిపోవుచుండిరి. వారిలో నొకని యొద్ద నొకగాడిదయుండెను. కొంతదూరము దారిసాగినతరువాత రెండవమార్గస్థుఁడలసి నడువలేక తోడివానివద్ద నద్దెకుపుచ్చుకొని గాడిదమీఁద నెక్కిపోవుచుండెను. ఈప్రకారముగా మఱికొంతదూరము పోయినపిమ్మట వాఁడాగాడిదను దిగి దాని నీడలోఁ గూరుచుండెను. ఇంతలో గాడిదయొక్క యజమానుఁడువచ్చి కలిసికొని తన్నుఁగూడ దానినీడలోఁ గూరుచుండనియ్యవలసినదని రెండవవానినడిగెను. ఆగాడిదయొక్కనీడ యొక్కనికిమాత్రమే సరిపోవునదిగానున్నందున, వాఁడు తానద్దెకు

బుచ్చుకొన్న గాడిదయొక్క నీడ తనయొక్కనిదే కాని యందితరులకు భాగము రాదని చెప్పి యజమానునికి తావియ్యక నిరాకరించెను. అందుపయిని సొంతగాఁడు తాను గాడిదనుమాత్రమే యద్దెకిచ్చితినిగాని దానినీడ నియ్యలేదని యొక యద్భుతయుక్తి కల్పించి తగవులాడ మొదలుపెట్టెను. ఈవిధముగా నారంభమయిన వివాద మంతకంతకు ముదిరి మాటలనుండి చేతులకు దిగఁగా, వారిద్దఱును లేచి ముష్టియుద్ధమున కారంభించిరి. ఈ సందడిలో గాడిద సందుచేసికొని కాలికొలఁదిని పరుగెత్తి వారి ముష్టియుద్ధము ముగియులోపల వారిదృష్టి పథమును దాఁటిపోయెను.

గీ. పుడమిలోపలఁ గొందఱు పురుషవరులు
నిర్ణిమిత్తంబుగావట్టి నీడకొఱకుఁ
గయ్యమాడుచు మున్నున్న గట్టిసొత్తుఁ
గూడదాఁగైకె పోఁగొట్టు కొందు రహహా!

విగ్రహముల విక్రయించు పురుషుఁడు.

ఒకానొక యాచార్యపురుషుఁడు బీదతనముచేత బాధపడుచు విక్రయించుటకయి తన యింటనున్న యొక రాగివిగ్రహమును దీసికొనివచ్చి కనఁబడినవారి కెల్లను జూపి "ఓ భక్తాగ్రేసరులారా! ఈవిగ్రహము నొద్దనుంచుకొని కొలుచుచుండువారికి మహైశ్వర్యము పట్టును. ఇంతమహిమగల యీ యమూల్యవిగ్రహమును మీకల్పక్రయమునకమ్మెదను. మీలో నెవ్వరైనను దీనిని శీఘ్రముగాఁగొని భాగ్యసంపన్నులుకండు." అని యందఱికిని హితబోధచేయఁజొచ్చెను. అప్పుడక్కడనున్నవారిలో నొక బుద్ధిమంతుఁడా గురూపదేశము విని దాపునకువచ్చి గురువందనముచేసి "స్వామీ! అటువంటి యైశ్వర్యదాయకమయిన దివ్యవిగ్రహమును తమయొద్దనే యుంచుకొని యది ప్రసాదించెడి యైశ్వర్యమునంతను తామే యనుభవింపక యింత స్వల్పధనమున కితరులకేల విక్రయించెదరు?" అనియడిగెను. "ఈ క్షణముననే నాకిప్పుడు కొంతసొమ్ము కావలసియున్నది. ఈ దేవత చిరకాల మారాధించినఁగాని ధనమియ్యదు." అని యాచార్యుఁడాతని కుత్తరము చెప్పెను.


గీ. అబ్బు సిరి మంత్ర తంత్రాళి నంచుఁజాటి
యమ్ముదురు వాని వంచకు లన్యులకును.
అదియె నిజమైన, సిరి తామె యనుభవింప
కేల రాగికానుకు విక్రయింపవలయు?



కుంటివాఁడు, గ్రుడ్డివాఁడు.

ఒక కుంటివాఁడును గ్రుడ్డివాఁడును పూర్వమొకసారి యొక గ్రామమునకు పోవలెనని బయలుదేఱిరి. కుంటివాఁడు మెల్లగా కుంటుచు కొంతదూరము నడిచి నడవలేక యొక చెట్టుక్రిందఁ గూరుచుండెను. గ్రుడ్డివాఁడును తడవుకొనుచు త్రోవ పొడుగునను దెబ్బలు తగిలించుకొనుచు నడిచివచ్చి యాచెట్టుకడకే చేరెను. ఇట్లిద్దఱును నొక్కచోటఁ జేరి యెక్కడికిఁ బోయెదవని యొండొరుల నడిగి యిరువురును నొక్కయూరికే పోవలసినవారుగాఁ దెలిసికొనిరి. వారిలో గ్రుడ్డివాఁడు "నేను పోవలసిన గ్రామమిచ్చటికి క్రోసెడుదూరమే యున్నను నేను నడచుటకు శక్తుఁడనయియున్నను త్రోవ కనఁబడకపోవుటచేత పోలేకున్నాను" అని పలికెను. కుంటివాఁడు తాను త్రోవను చూడఁగలిగినను కాలులేకపోవుటచేత నంతదూరము చంకకఱ్ఱలతో నడవలేకున్నానని చెప్పెను. అప్పుడు వారిద్దఱును కొంతసేపాలోచించి యొక యుపాయము కనిపెట్టి కుంటివాఁడు గ్రుడ్డివాని బుజముమీఁద నెక్కి త్రోవచూపునట్లును, గ్రుడ్డివాఁడు కుంటివానిని తన వీపుమీఁద నెక్కించుకొని నడిచిపోవునట్లును, తమలోఁ దామొక యేర్పాటుచేసికొని యాప్రకారముగాఁ జేసి యుభయులును సుఖముగా గమ్యస్థానమును జేరిరి.

గీ. అంగహీనులు సహిత మన్యోన్యశరణు
లగుచు సాధించుకొనవచ్చు స్వార్థములను.
కావునను నంగవైకల్య కారణమున



రెండుమేఁకలు.

ఒకనాఁడు రెండుమేఁకలు చెఱియొకవైపునుండియువచ్చి యొకకాలువగట్టు చేరెను. ఈవలనుండి యావల కాకాలువమీఁద నడ్డముగా నొకబల్లచెక్క వేయఁబడి యుండెను. ఆబల్లచెక్క మిక్కిలి సన్నముగానుండుటచేత నొక్కసారి యొక్క మేఁక దక్క రెండును దానిమీఁదినుండి నడుచుట కనుకూలపడకుండెను. అయినను మేఁకలు మిక్కిలిగర్వముకలవై తమలోనొకదానిని ముందుగా కాలువదాఁటిపోనీక యొకసారియే రెండును చెఱియొక ప్రక్కనుండియు బల్లమీఁదికెక్కివచ్చి మధ్యగా తారసించెను. ఈబల్లమీఁదినుండి కాలువను దాఁటుటకు నీకెంత స్వాతంత్ర్యమున్నదో నాకు నంతస్వాతంత్ర్యమున్నదని యొకటియు, ఈబల్లనీయొక్కదాని నిమిత్తమే వేయఁబడియుండలేదని రెండవదియు, కొంతసేపు తగవులాడి యొకదాని నొకటి త్రోసికొని రెండును కాలువలోఁబడి మృతినొందెను. మఱికొంతసేపటికాప్రకారముగానే మఱి రెండుమేఁకలు చెఱి యొక్కవైపునుండియు నా కాలువగట్టుకువచ్చి యొక్కసారియే బల్లమీఁదికెక్కి కాలువనడుమ తారసించుట తటస్థించెను. అవి మిక్కిలి సాధుస్వభావము కలవగుటచేత వెనుకటివానివలె పోట్లాడక తమలోనొకటి వెనుకకు పోవలెనని యెంచి యాయిరుకుబల్లమీఁద తిరుగుట కవకాశముచాలక యాలోచించి యొకటి బల్లమీఁదపరుండి రెండవదానిని మెల్లఁగా తనమీఁదినుండి దాఁటిపొమ్మనిచెప్పెను. అట్లుచేసి రెండును సుఖముగా కాలువదాఁటితమదారిని తాముపోయెను.

గీ. గర్వమున నొండొరులతోడఁ గలహమాడు
నలఁగరులు చెడిపోదు రవనియందు.

తెనాలి రామకృష్ణుఁడు.

ఈతనికి మొట్టమొదట రామలింగమని పేరనియు, ఆపేరితోనితఁడు శివభక్తిపరాయణుఁడయి లింగపురాణమును తెనిఁగించెననియు, చెప్పుదురు గాని యిదియెంతవఱకు నిజమో తెలియదు. ఈతనిచే నాంధ్రీకరింపఁబడినదన్న లింగపురాణ మిప్పు డెక్కడను గానఁబడదు. అప్పకవి మొదలగువారు రచించిన లక్షణగ్రంథములలో నందలి పద్య మొక్కటియు నుదాహరింపఁబడి యుండకపోవుటచేత పూర్వకాలమున దుసహితపట్టి గ్రంథమున్నట్టు తోఁచదు. ఈకవి మొట్టమొదట శివభక్తుఁడయినను విష్ణుభక్తులగు చంద్రగిరిరాజులను సంతోషపెట్టుటకయి తరువాత విష్ణుభక్తుఁడయి వైష్ణవులను గురువులనుగాఁ గైకొనియెననియుఁ జెప్పుదురు. ఈకథ సత్యమైనను గావచ్చును. ఇతఁడు రచియించినట్టు చెప్పెడు చాటుపద్యములలోఁ గొన్నిటిలో నీతనిపేరు రామలింగమని కానఁబడుచున్నది. అందొకపద్యము నిం దుదాహరించుచున్నాను:—

ఉ. లింగనిషిద్ధుఁ గవ్వలచెలింగని, మేచక కంధరుఁద్రి శూ
లింగని, సంగతాళిలవలింగని, కర్దమదూషితన్మృణా
లింగని, కృష్ణచేలునిహలింగని, నీలకచన్ విధాతృనా
లింగని, రామలింగ కవి లింగనికీర్తి హసించుదిక్కులన్.

కూర్మపురాణమునందు రాజలింగకవి కవిస్తుతిచేయుచు "రంగనాథుని రామలింగకవిని" అని రామలింగనామమునే వాడియున్నాఁడు. ఈ రామకృష్ణకవి కృష్ణామండలము లోని తెనాలిగ్రామమునందు శాలివాహనశకము ౧౩౯౪ వ సంవత్సరమున ననఁగా క్రీస్తుశకము ౧౪౭౨ వ సంవత్సరమున జననమొందెననియు, ఈతని యింటిపేరీశ్వరప్రగడవారనియు, పయికాలమును సూచించెడి యీతని జన్మపత్రికవలన నితఁడు మంచిలగ్నమునఁ బుట్టినట్టు కానవచ్చుచున్నదనియు, అఱువది సంవత్సరముల క్రిందట తమ దక్షిణహిందూస్థాన కవిచరిత్రమునందు కావలి వేంకట రామస్వామిగారు వ్రాసియున్నారు. అయినను మనకీతనికాలమునుగూర్చి యిప్పుడు దొరకిన నిదర్శనలను బట్టిచూడఁగా పూర్వోక్తకాలము సరియైనదని నమ్ముటకు వలనుపడదు. కృష్ణకవిదని చెప్పఁబడెడు జన్మపత్ర మిటీవలివారిచేత సృష్టింపఁబడినదయి వలెను అటుగాక యితఁడుపయిని జెప్పఁబడిన సంవత్సరమునందే జన్మించె పక్షమున, ఈకవి కృష్ణదేవరాయలు సింహాసనమునకు వచ్చునప్పటికే ? నేఁబదియేండ్ల ప్రాయముగలవాఁడయి యుండవలెను. రామకృష్ణకవి యష వారితోను తిరుమల తాతాచార్యులవారితోను సమకాలికుఁడయి చ.

వేంకటపతిరాయల ప్రభుత్వకాలములో నుండినవాఁడయినట్లు కొన్ని నిదర్శనములు కనఁబడుచున్నవి. ఈ వేంకటపతిరాయలు వసుచరిత్రమును కృతినందిన తిరుమల దేవ రాయల యనంతరమున తన రాజధానిని విద్యానగరమునుండి చంద్రగిరికి మార్చుకొని క్రీస్తుశకము ౧౫౮౬ వ సంవత్సరము మొదలుకొని ౧౬౧౪ వ సంవత్సరమువఱకును రాజ్యము చేసినవాఁడు. కృష్ణదేవరాయని మరణానంతరమున నేఁబదియైదు సంవత్సరములకు రాజ్యమునకు వచ్చిన వేంకటపతిరాజుయొక్క రాజ్యకాలములో నున్న రామకృష్ణకవి నిజముగా నొకవేళ కృష్ణదేవరాయల కాలములోఁ గూడ నుండుటయే తటస్థించినపక్షమున, అతఁడప్పుడు బాలుఁడయి యుండవలెను గాని జన్మపత్రమునందు జెప్పఁబడిన ప్రకారముగా వయసుమీఱినవాఁడయి యుండఁజాలఁడు కాఁబట్టి యా జన్మపత్ర మెంతమాత్రమును విశ్వాసపాత్రమయినదికాదు. ఈ కాలవ్యత్యాసమును సరిపఱుచుటకయి కొందఱప్పయ్యదీక్షితులవారుకూడ కృష్ణదేవరాయలకాలము నాఁటి వారేయని చెప్పుచున్నారు. అప్పయ దీక్షితులవారు మిక్కిలి వృద్ధులగువఱకును జీవించినవారగుటచేత బాల్యమున కృష్ణరాయని దినములలోనుండిన నుండవచ్చునుగాని యీ సంస్కృత విద్వత్కవి వేంకటపతిరాయల యాస్థానమునందేయుండి ప్రసిద్ధుఁడయినవాఁడు. ఈ దీక్షితులవారు కాంచీపురమునకు నలువదిమైళ్లదూరములోనున్న యడెపోలమను సగ్రహారమున నీశ్వరాంశచేత నారాయణదీక్షితునకు పుత్రుఁడయి పుట్టెననియు, ఇతఁడు తన పండ్రెండవసంవత్సరమునాఁటికే వేదాధ్యయనము చేసి "శివార్చన చంద్రిక", "శివతత్త్వ వివేకము", "శివమణిదీపిక", "ఆత్మార్పణము" మొదలయిన శైవగ్రంథము లనేకములు చేసెననియు, వాదమునందు వేంకటపతిరాయల సంస్థానమున రాజగురువయిన తాతాచార్యుల నోడించి రాజసమ్మానము పొందెననియు, కావేరీతీరమునం దనేకయాగములు చేసి యవసానదశయందు కాశీవాసము యవలెనని యెబ్బదియేండ్లు నిండినతరువాత ప్రయాణమయి పోవుచుండఁగా శివలో చిదంబరపుర నివాసులాతనిని పోనీయక తమ యూరనుండునట్లు ప్రార్థించి నందున నపరకాశియగు చిదంబరమునందుండియుండే దేహవియోగము నొందె ఽ, అతఁడెనుబది పుస్తకములు రచియించెననియు, చెప్పుదురు. ఇప్పుడీమహాకవి గ్రంథము లనేకములు నశించినవి. కువలయానంద మనెడి యలంకారశాస్త్రము మయి సర్వదేశములయందును వ్యాపించియున్నది. తనతండ్రికిఁ గలిగిన వర్ణించుచు నీలకంఠవిజయమను సంస్కృతగ్రంథమునుజేసిన యయ్యదీక్షితులవారికి మేనల్లుఁడయి మధురరాజగు తిరుమలనాయకునియొద్ద మంత్రిగా ఽ, ఈ తిరుమలనాయకుఁడు మధురాపురము రాజధానిగా హూణశకము

౧౬౨౩ మొదలుకొని ౧౬౪౫ వ సంవత్సరమువఱకును పాండ్యదేశమును పాలించి నందునను, ఆకాలమునందుండిన యయ్యాదీక్షితుల మేనమామయైన యప్పయ్యదీక్షితుల వారు నూఱుసంవత్సరములక్రిందట కృష్ణదేవరాయల సభయందుండిరనుట నమ్మఁదగి నది కాదు. అందుచేత దీక్షితులవారితోడి సమకాలికుఁడయిన రామకృష్ణకవియు కృష్ణ రాయని యాస్థానమునందుండలేదనుట నిశ్చయము.

రామకృష్ణునిగూర్చి తాతాచార్యులవారితో సంబంధించిన కథలనేకములు చెప్పుచున్నారుగాన, దీక్షితులవారి చరిత్రమువలెనే యాచార్యులవారి చరిత్రమును మన కథతో నంతగా సంబంధించినది కాకపోయినను తాతాచార్యులవారినిగూర్చియుఁ గూడ నిచ్చటఁగొంచెము వ్రాయుచున్నాను. ఈయన జన్మస్థలము కాంచీపురము; ఈతఁడు గొప్ప విద్వాంసుఁడును, సంస్కృతకవియు, ధర్మాత్ముఁడును అయియుండెను. అప్పయ్యదీక్షితులవారు శివాంశచేత పుట్టిరని చెప్పినట్లే యితఁడు విష్ణ్వంశచేతఁ గలిగెనని జనులు వాడుకొందురు. ఇతఁడు తనధనముతో బీదలకనేకవివాహములు చేయించినందున, వీరివంశనామము తిరుమలవారయినను తరువాతఁ గన్యాదానమువారని మాఱినది. ఈతఁడు గీర్వాణభాషలో "సాత్త్విక బ్రహ్మవిద్యావిలాసము" అను గ్రంథమునుజేసెను. ఇతఁడు చంద్రగిరిరాజులకు వంశగురువయి తఱుచుగా కాంచీ నగరమునుండి చంద్రగిరికిఁబోయి వేంకటపతిరాయల సంస్థానమునందు వసించుచు వచ్చుటచేత, ఈయన కక్కడ రామకృష్ణకవితోడ సంబంధము కలుగుచువచ్చెను. ఈ తాతాచార్యులు మొట్టమొదట రామరాజుయొక్క రాజ్యాంతదశలోఁ దలయెత్తి వైష్ణవమతమునం దత్యంతాభినివేశముగలవాఁడయి ఆనశిష్యులయిన రాజులబలముచేత బలవంతముగా జనులనుబట్టి చక్రాంకణాదులు చేయుచువచ్చెను. అందుచేత "తాతాచార్యులవారి ముద్రబుజమునుతప్పినను వీపుతప్పదు" అనుసామెత నేటివఱకు వచ్చుచున్నది.

రామకృష్ణకవియొక్క కాలమును నిర్ధారణముచేయుటకుఁదగిన యాధారవ కొన్ని తద్విరచితమైన పాండురంగ మాహాత్మ్యమునందే కనఁబడుచున్నవి. కవి క్రిందిపద్యమునందు కృతిపతియైన విరూరి వేదాద్రియొక్క గురువునుగా కం.. యప్పలాచార్యులవారిని వర్ణించియున్నాఁడు—

సీ. వేదమార్గ ప్రతిష్ఠాదైవతజ్యేష్ఠుఁ డభ్యస్త షడ్దర్శనార్థరాశి
యతిరాజ రచితభాష్యగ్రంథగ్రథిత యఖిల పురాణేతిహాసకర్త
బంధురదివ్యప్రబంధానుసంధాత పంచసంస్కారప్రపంచచణుఁడు
వాధూలమునిచంద్ర వంశవర్ధనమూర్తి సకలదేశాచార్య నికరగురువు

పట్టమేనుంగు శ్రీరంగ పతికిసన్న
గారిగర్భాంబురాశి నీహారరశ్మి
సారసాహిత్య సర్వస్వ శయ్యపేటి
యాశవందారు కందాళ యప్పగారు.

వైజయంతీవిలాసమును రచియించిన సారంగు తమ్మకవియు నీ కందాళ యప్పలాచార్యులవారినే తన గురువునుగా విప్రనారాయణచరిత్రముయొక్క ప్రథమాశ్వాసమునం దీక్రిందిపద్యముచేతఁ జెప్పియున్నాఁడు—

క. వందారు దాసజనతా
మందారున్వేదశాస్త్ర మహితప్రజ్ఞా
బృందారకగురు మద్గురుఁ
గందాళాప్పలగురు న్జగద్ధితుఁ గొలుతున్.

ఈ యుపద్యద్వయమును బట్టిచూడఁగా రామకృష్ణకవియు తమ్మకవియు సమకాలీనులగుట స్పష్టమగుచున్నది. వీరిలో తమ్మకవి తన వైజయంతీవిలాసమునందు తాను గోలకొండ కరణమయినట్లును తనకాలమునందా దేశమును మహమ్మదుశాహి పాలనము చేయుచుండినట్లును ప్రథమాశ్వాసములో నీక్రిందిపద్యమునఁ జెప్పియున్నాఁడు—

చ. ఇనసమతేజులౌ నృపులనెల్ల మహమ్మదుశాహియేలు నీ
యెనుబదినాల్గు దుర్గముల నేలిన యేలిక గోలకొండ త
ద్ఘననగరస్థలిన్ గరణికంబొనరించును దమ్మమంత్రి యా
జనపతి రమ్ముపొమ్మనఁ బ్రజల్లయ పెట్ట గృహస్థులౌననన్.

ఈ మహమ్మదుశాహి నబాబుగానుండి గోలకొండరాజ్యమును క్రీస్తుశకము ౧౫౮౧ వ
సంవత్సరము మొదలుకొని ౧౬౧౧ వ సంవత్సరము వఱకును పాలించినందున, ఈతని
కాలమునందున్న తమ్మకవియు నాకాలమునందే జీవించియుండెను. తమ్మకవితోడి
సమకాలికుఁడయిన రామకృష్ణకవియు నించుమించుగా నీకాలమునందే యనఁగా
పదునాఱవశతాబ్దాంతమునందును పదునేడవశతాబ్దాదియందు నుండెననుటకు సందే
హము లేదు. కవియొక్క కాలనిర్ణయము చేయుటకు పాండురంగ మాహాత్మ్యమునం
దొక శ్లోకయాధారముకూడ కనఁబడుచున్నది. పాండురంగమాహాత్మ్యమును కృతినందిన
విరవేదాద్రి యొక చిన్న జాగీరుదారయిన పెదసంగమరాజువద్ద ప్రధానిగా
నుండెను. ఈవిషయము పాండురంగమాహాత్మ్యమునం దిట్లు చెప్పఁబడినది—

సీ. తన కులాచారవర్తన వైష్ణవాచారపర్యాయముల కొజ్జ బంతియనఁగఁ
దనసూనృతము పురాతనసత్యనిధుల యున్నతికిఁ బునః ప్రతిష్ఠితముగాఁగ

దనబుద్ధి నీతిశాస్త్ర రహస్యములు తెల్లముగఁదెల్పు వ్యాఖ్యానముద్రగాఁగఁ
దనరాయుగంటంబు మొనవాఁడి విశ్వంభరా ప్రజలకుఁ బ్రాణరక్షగాఁగ
వెలయు మంగయగురువభూవిభుని పెద్ద
సంగభూపాల మణిరాయసప్రవర్త
ప్రియయుతుండైన రామానుజయ్యసుతుఁడు
భద్రచారి విరూరి వేదాద్రిశౌరి.

కృతినాయకుఁడైన వేదాద్రికి ప్రభువగు సంగరాజుయొక్క తండ్రి గురవరాజు సదాశివదేవరాయని రాజ్యకాలములోనుండి యాతనివలన శాలివాహనశకము ౧౪౬౫ సంవత్సరమునందనఁగా హూణశకము ౧౫౪౩వ సంత్సరమునందు దేవుని నిమిత్తము నాలుగుగ్రామములు సంపాదించినట్టు మెకెంజీదొరవారు సమకూర్చి చెన్నపురిలో ప్రాగ్దేశలిఖితపుస్తక నిలయమునందుంచిన స్థానికచరిత్రమువలనఁ దెలియవచ్చుచున్నది. మంగయకొడుకైన గురవరాజును మంగయతమ్మునిగాఁ జెప్పినయీచరిత్రమునమ్మవచ్చునో యాలోచనీయముగానున్నది. ఈకాలమును బట్టిచూచినను గురవరాజు కొడుకయిన సంగభూపాలుఁడు పదునాఱవ శతాబ్దముయొక్క కడపటి భాగమునందు రాజ్యముచేసినట్టే యూహింపఁ దగియున్నది. ఆతని యాశ్రితుఁడగుటచేత రామకృష్ణకవియు ౧౫౬౦-౭౦ది సంవత్సర ప్రాంతమునుండి కవియై యుండవచ్చును. కవి పాండురంగమాహాత్మ్యమును వేదాద్రి కంకితముచేయునప్పటికే వేదాద్రికి కొడుకులు మొదలయినవారు కలిగియున్న ట్లీపద్యమువలనఁ దెలియవచ్చుచున్నది.

క. సోదరులు సుతులు సతులును
వేదోదితమార్గచర్య వినయమునయమున్
శ్రీదాంపత్యము నెసఁగఁగ
వేదాద్రిమహాప్రధాని వెలయుంగృతులన్.

ఈరామకృష్ణకవియాజ్ఞవల్క్యబ్రాహ్మణుఁడు; కౌండిన్యసగోత్రుఁడు; తండ్రిరామయ్య; తల్లిలక్ష్మమ్మ. తాను తెనాల్యగ్రహార నిర్ణేతయయినట్టును, ఆశుకవిత్వాదులయందు మేటియైనట్టును, కృతిపతి తన్నుద్దేశించి పలికినట్టుగాకవియే పాండురంగమాహాత్మ్యమునం దీక్రిందిపద్యములతోఁ జెప్పుకొనియున్నాఁడు—

క. నను రామకృష్ణకవిఁ గవి
జనసహకారావళీ వసంతోత్సవ సూ
క్తినిధిఁ బిలిపించి యర్హా
సనమునఁగూర్చుండఁ బనిచి చతురత ననియెన్.

సీ. నలుఁదెఱంగులకావ్య నవసుధాధారల ఘనుఁడవాశువునందుఁ గరము మేటి
వఖిలభూమీపాలకాస్థాన కమలాకరోదయ తరుణసూర్యోదయుఁడవు
శైవవైష్ణవపురాణావళి నానార్థరచనాపటిష్ఠైకరమ్యమతివి
లౌకికవైదికలక్షణచాతుర్య ధైర్యప్రభారూఢ కార్యచణుఁడ
వాంధ్రభూమికుచాగ్రహారాభమైన
శ్రీతెనాల్యగ్రహారనిక్షేతవగ్ర
శాఖికాకోకిలమవీవు సరసకవివి
రమ్యగుణ కృష్ణ రామయ రామకృష్ణ.

కం. కౌండిన్యస గోత్రుఁడ వా
ఖండలగురు నిభుఁడ వఖిలకావ్యరస సుధా
మండనకుండలుఁడవు భూ
మండలవినుతుఁడవు లక్ష్మమాంబతనయా.

కం. యశము గలిగించు నీవ్పుడు
విశదోక్తులఁ బౌండరీక విభుచరితఁ జతు
ర్దశ భువనవినుతముగ శుభ
వశగతి నాపేరనుడువు వరతత్త్వనిధీ,

ఉ. స్కాందపురాణ నీరనిధి కౌస్తుభమై ప్రభవించు దేవకీ
నందను సత్కథోద్యమము నవ్యకవిత్వకళాకలాపమౌ
కుందనమున్ ఘటించి కడుఁగ్రొత్తగు సొమ్మొనరించి విష్ణుసే
వందిలకించు నప్పరమ వైష్ణవకోటి నలంకరింపుమా.

మ. ఉదయం బస్తనగంబు సేతువు హిమవ్యూహంబునుం జుట్టిరా
విదితంబైనమహి న్మహాంధ్రకవితా విద్యాబలప్రౌఢి నీ
కెదురేరీ సరసార్థబోధ ఘటనా హేలాపరిష్కార శా
రదనీరూపము రామకృష్ణకవిచంద్రా సాంద్రకీర్తీశ్వరా!

ఈపద్యములనుబట్టి చూడఁగా కవి కొంతవఱ కాత్మశ్లాఘాప్రియుఁడని తోఁచక మానదు. ఇతఁడెంత ప్రౌఢకవియైనను స్వోత్కర్షప్రకటనము నింతగాఁ జేసికొనక నమ్రతనుజూపినచో నధిక శ్లాఘాపాత్రుఁడయియుండును. ఈతని నివాసస్థలము కృష్ణామండలములోని తెనాలియగ్రహారము; ఇతని పూర్వులు కాపురముండినచోటు తెనాలికి రెండుక్రోసులదూరములోనున్న గార్లపాడు గ్రామమనియు, ఇతఁడు తన నివాసము నచ్చటనుండి తెనాలిగ్రామమునకు మార్చుకొనెననియు నొకరు వ్రాసి

యున్నారు. ఇతఁడు చిన్నతనములో బట్టుపల్లెయను గ్రామమునందుండు భట్రాజులతో సాంగత్యముచేసి, వారి చెలిమిచేత సంస్కృతాంధ్ర సాహిత్యమును కవిత్వకౌశలమును సంపాదించి, బుద్ధిబలముచేత ప్రబంధకవీశ్వరుఁడయి వన్నెకెక్కెనఁట. ఇతఁడు రచియించిన పుస్తకము పాండురంగమాహాత్మ్యమను స్థలపురాణము. ఇందుఁగొన్ని వర్ణనలు విలక్షణములుగానుండును. "పాండురంగ విభుని పదగుంభనంబును" అన్నట్లితని కవిత్వము పదములకూర్పుచేత మేలిమిగన్నది. అందు నిరర్థకపదములెక్కుడనో కాని కానఁబడవు

క. అటులేనియుఁ జెప్పెద నీ
పాటిపాటి తలపోఁతలెల్లఁ బోవ నడుపు మా
రటము పసగు నెమ్మనము నె
క్కుటిగా నునరించి గట్టిగా వినుమధిపా.

ఇత్యాదిపద్యములలో 'గట్టిగా' లోనగుపదము లొకానొకటి యక్కడక్కడ వ్యర్థములుగాఁ దోఁచినను మొత్తముమీఁదఁ బదసందర్భ మితనికిఁ గుదిరినట్లు మఱియొక కవికిఁ గుదిరినదని చెప్ప వలనుపడదు. ఈ పాండురంగ మాహాత్మ్యమునకే పాండురంగ విజయమని నామాంతరముగలదు. ఇదిగాక పాండురంగవిజయమని రామకృష్ణకవి విరచితగ్రంథము వేఱొకటియున్నదని కొందఱందురుగాని యామాట పాటింపఁదగినది కాదు. ఈకవికి తరువాత నల్పకాలములోనే యున్న యప్పకవిలోనుగాఁగల లాక్షణికు లొక్కరును పాండురంగవిజయ మున్నదనిచెప్పి దానిలోనుండి యొక్కపద్యమునైన నుదాహరించియుండలేదు. ఇప్పుడు పాండురంగవిజయములోనివని యందందుఁ జదువఁబడెడు పద్యములలో ననేకము లితరగ్రంథములలోనివిగాను కొన్ని యప్రౌఢకవి కల్పితములుగాను గానఁబడుచున్నవి. ఎట్లనఁగా

సీ. భుజగలోకాధీశ భోగతల్పశయాన హరిరూపధర మహాపురుషయనుచు
నతులాబ్జ మకుటవర్ణితపాదరాజీవ రామార్చనీయ శ్రీరంగయనుచు
మారీచమదభంగ మహితవాయవ్యాస్త్ర శరదనిద్రితనేత్ర శౌరియనుచు
సముదగ్రవర్షావ సరయోగనిద్రాణ కరిరాజవరద శ్రీకాంతయనుచుఁ
దలఁకు నులుకును నలుకుఁ బెగ్గిలుచుఁబలుకు
సఖులనయనస్వర శిరోజ చరణకలన
పవనకందర్ప ఘనహంస జవనతురగ
భటనటప్రియ సముదాయ పటిమదోఁప.

ఈపద్యము పాండురంగవిజయములోనిదని సర్వసాధారణముగాఁ జదువుదురు. నిజము

చారింపఁగా నిది పైఁడిమఱ్ఱి వేంకటపతికృత చంద్రాంగదచరిత్రమునందలి చతుర్థాశ్వాసములోనిది ఇట్లే

గీ. అరుణపల్లవరుచిఁబోలు నాపదంబు
లాపదంబులఁబోలు నయ్యలకజాత
మలకజాతముఁబోలు నిత్యముఖలీల
నిత్యముఖలీలఁబోలు నన్నెలఁతనడుము.

అను నీపద్యము పాండురంగ విజయములోనిదని కొందఱు చెప్పుచున్నను, ఇది కూచిమంచి తిమ్మకవికృతమైన రసికజనమనోభిరామములోఁ గనఁబడుచున్నది. ఈప్రకారముగానే పాండురంగ విజయములోనివని చదువఁబడెడు మఱికొన్ని పద్యము లితరప్రబంధములలోనివిగాఁ గనఁబడుచున్నవి. తాను ప్రబంధరూపముగాఁ బాండురంగ మాహాత్మ్యములోఁ జెప్పినకథనే స్వీకరించి యాకవియే మరల పాండురంగ విజయమని మఱియొక ప్రబంధమును జేయవలసిన యావశ్యకము సహితముండదుగాన పాండురంగ విజయమని వేఱొకప్రబంధమున్నదన్నవార్త కల్లయని నిశ్చయింపవలసియున్నది. ఇతఁడు నిరోష్ఠ్య రామాయణము మొదలయిన చిత్రకావ్యములను రచియించెననియొక ప్రవాదము కలదుగాని యదియు నిజమయియుండదు. ఇతఁడు వికటకవియనియు, అనేకుల ననేకవిధముల వంచించెననియు, పెక్కుకథలు చెప్పుదురుగాని పాండురంగ మాహాత్మ్యము నంతటి భక్త్యావేశముతో రచియించిన వైష్ణవ భక్తాగ్రేసరుఁడు పామరజనైకాదరణీయములైన తుచ్ఛకార్యములకు లోనగునాయని సందేహింపవలసియున్నది. ఈదేశములో పామరజనులు కవులు రసికులని చూపుటకయి వారికి వేశ్యాగమన దోషాదు లారోపించుట చిరకాలమునుండి యాచారమయియున్నది. ఇతఁడు వికటకవి యని చూపుటకయి యితఁడు రచియించిన పుస్తకమొక్కటియు లేదు.

"శ—— విజయంబుచెప్పెదఁ జిత్తగింపు
మేకదంతుండు నీకిచ్చు నింతబొచ్చు."

ఇత్యాదులగు యతిభ్రంశ దోషాదులనుగలిగిన పనికిమాలిన బూతుపుస్తకము నొకదాని నెవ్వరో మహాత్ములు "శ—— విజయ" మనెడి యపాత్రపుపేరుతో రచియించి దాని కర్తృత్వమును రామకృష్ణునకారోపించిరిగాని యందొక పద్యపాదమునైనను జదివిన వారికాపాడుపుస్తకము రామకృష్ణవిరచితముకాదని తోఁచకపోదు. తన పుస్తకమునందుఁ జూపిన యహంభావమునుబట్టి యితఁ డితరకవులగ్రంథముల నాక్షేపించి పద్యములు చెప్పెనన్నంతవఱకు నమ్మవచ్చును.

 (సశేషము) కం. వీరేశలింగము.

రామాభ్యుదయము. (౧౬-పుట శేషము.)

క. అనితలఁచితలఁచి వెనుకటి । మునిశాపముతప్పలే దమోఘుంబదియై
ననుఁ దలకూడదొకోయని । జనవరుఁడు దురంతచింత సంధిలఁబొగులున్.

వ. ఇవ్విధంబున నాదశరథుండు తన యసంతాన చింతావధి వ్యథాడోలాయమాన
మానసుండయియుండ నొకనాఁడు వశిష్ఠవామదేవాదివాచంయమ సముదయం
బేతెంచి భూకళత్రునకుం బుత్రకామక్రమ చికీర్షాహర్ష ప్రకర్షంబువొడమ నిట్లనిరి.

చ. పులులకు బుద్ధిచెప్పకొని పూరియుగిరియు మేటిలేటిలేఁ
బిలుకల వెంటఁద్రిప్పకొని పెంచుచుఁగానల సంచరించు నా
కలయికలంటి మాయపుమృగంబులఁ గా నొకమానవుండునై
మెలఁగుటగానరాదతని మెచ్చఁగనేర్తుమె ఋశ్యశృంగునిన్.

క. పుట్టినదిమొదలు మొకముల । చుట్టఱికం బెఱుఁగుఁగాని సుదతులు సుతులున్
జుట్టలునని యీవెతలన్ । గట్టువడియెఱుంగఁ డతఁడొకఁడు ధాత్రీశా.

క. ఆయాసపడకరాఁడు మ । హాయత్నము సేయవలయుననికాని నిజం
బాయన వచ్చినయప్పుడ । యాయెనయాసవనకర్మ మవనీనాథా.

క. నాపుడు నంతటివారట । రేపారని యటునమస్కరించినవాఁడై
కోవిదుఁ డుత్తరకోసల । దేవేంద్రుఁడు పలికెమంత్రి దిక్కుమొగంబై.

ఉత్సాహ. వీర లానతిచ్చినట్టి వింత వింటివేకదా
యూరుగిరుఁ జేరఁడంట యుండునంట కానలోఁ
బేరు ఋశ్యశృంగుఁడంట పిల్వఁబంపు పంపఁగా
నాఋషీశ్వరుండు వచ్చెనా ఫలించుఁగర్జముల్.

ఉత్సాహ. కానలోమృగంబు లోలగంబు సేయనుండు న
మ్మౌనిమండలేశ్వరుండు మనలఁగూడుజాడ లే
దైన నొక్క త్రోవద్రొక్క కతనిమానరాదు గా
పూనిచూడు మెవ్వఁడెఱుఁగుఁ బుణ్యమున్న నయ్యెడున్.

క. యోజింపుమనుచుఁ జెప్పిన । హాజారంబునకువచ్చి యమ్మంత్రివరుం
డేజాడఁబ్రియమొనర్చెద । రాజున కనితలఁచు నవసరంబునకుఁదగన్.

సీ. నీలంపుజడలకుఁ బిలిజల్లులుగావె నిగుడునిగ్గులలోని పొగరుఁదెగలు
చిలుకుఁజూపులకు మెచ్చులసీవిరుల్ గావె సోలపుఁద్రిప్పులలోని తళుకుఁగురులు
పలుకుఁదియ్యములకు వెలిగొడుగులుగావె నయగారములలోని నగపుపసలు
కలికిచెయ్యులకు బంగరు టెక్కెములుగావె సోమొలుంగులలోని మిసిమితేట

లిట్టిబిరుదులు గలిగియుఁ జెట్టిబిరుదు। లాసపడిరంచుఁ దముఁ బ్రోడలాడ వీణ
మలహరులు మ్రోయ నాందోళికలనవచ్చి। డిగ్గిపాడగన్న వెలయాండ్ర ఠీవిఁజూచి.

క. వెరవరు లీహావులకే। గురుమచ లనితలఁచి రాజు కొలువైయున్నాఁ
డరుదెండని తాముందర। నరిగి యెఱింగించియుండె నతఁడధిపతికిన్.

మ. అరవిందాననలెల్లనల్ల నపుడయ్యాస్థానముంజేరి బం
గరుబెత్తంబులవారు వేరుబడి వక్కాణించిచూపందమున్
దొరక్రీఁగంటఁ గనుంగొనంగ నొకసందోహంబుగావచ్చి మ్రొ
క్కిరి పయ్యెంటచెఱంగు ముంగొనలతోఁ గెంగేలుతోడెత్తుచున్.

క. అత్తఱి నత్తెఱవలతో। మత్తమరాళీ సమాగమన లీలలతో
వృత్తస్తనభారలతో। నుత్తరకోసలునిమంత్రి యొకమాటనియెన్.

ఉ. కానల ఋశ్యశృంగుఁడనఁగా నొకమౌనికుమారుఁడున్న వాఁ
డేనన సేటికిన్ ముని మృగేతర కృత్యమెఱుంగఁ డిందుబిం
బాననలార నేఁడెఱుఁగనయ్యెడు మీపసలెల్లరాజుగా
రానతి యిచ్చినారు కలరా చని యమ్మునిఁ దోడితేరఁగన్.

క. ఉన్నారు మంచియొచ్చెన। మిన్నలవలె రాజుపంపు మేకొన కిఁకమీ
రెన్నటికి మీవిలాసము। లిన్నియునెప్పటికిఁ జెప్ప రేచెలులారా.

క. కన్నార మీకుచంబులు। కన్నారతి మరునితోడఁ గళవళపడునా
పన్నారు దొంతులిలఁ గై। కొన్నారో యీపనిండికుండ లటంచున్.

క. అనిన నొకపల్లవాధర। తనుమధ్యల మ్రోలనిలిచి తనవిలసనముల్
చనుఁగవపై మొనయింపుచు। వినయాంజలిమీఱ విఱ్ఱవీఁగుచుఁ బలికెన్.

క. ఎన్నిదినంబులు మితి యే। కన్నియఁబంచెదరు మాని కడకనవలెనా
మన్నించి మీరునడపఁగ। నున్నారమె యుండఁగల సమున్నతినెల్లన్.

చ. పొలఁతుక లెందుఁ గొప్పులకుఁ బువ్వులు నైతురుగాని వాఁడిచూ
పులకును గల్కిపల్కులకుఁ బువ్వులువైచినవారమేమ పో
ఱేకులలోని వెన్నెలలపేర మెఱుంగులలోని నవ్వులే
మొలకలపేర దేవరమముం గొనియాడుదు రెల్లప్రోడలున్.

చ. మలఁచినఁ జాలుఁగాక మగమానిసిరూపులు చాలకైనఁ జె
క్కులు పులకింపఁజేసి యదిగో వలపింతుమనన్ వినంగనం
గల మగరూపుమాయెదురుకట్లకు వచ్చిన నెంతగాదు ప్రే
మల వలరాచమోమెఱుక మానినిఁ జేసిటఁదెత్తు మమ్మునిన్.

చ. అనవినిమెచ్చి రాజు వివిధాభరణాఢ్యకురంగనాభి చం
దనములు దానటంటినఁ బ్రధానుఁ డొసంగినఁబట్టి భామ ల
య్యనుమతిగాంచి దండియ లుపాంగము మద్దెల తాళ మావజం
బునుగొనిమేళమై మునితపోవనికిం జని నిల్చిరొక్కెడన్.

వ. అయ్యెడ.

గీ. కలువచెలి దొంగరాయిడి గలుగునింక । ననుచు మునుమున్న పద్మిని వనవికాస
ధన మునిచి నీటనిడురాగితార్పవోలెఁ। బడియెఁ బడమటికడలిలోఁ బద్మహితుఁడు.

క. తొట్టుకొనిసంజకెంప। స్పట్టున రవిఁబాసి సితగభస్తి నెదురుకో
నట్టె సిరివచ్చుటకునై । పట్టిన కెంబట్టు దిష్టిపాలకిఁబోలెన్.

క. కలయికలెడసినజక్కవ । చెలువల కన్నీటిపదనుచే నెల్లెడలన్
మొలచెననఁగ నలుఁగడలన్ । బలిసి తమోలతలు బయలుపందిరి ప్రాఁకెన్.

చ. అల మరునాజ్ఞ శీతకరునవ్వలరమ్మని చెప్పి గుంపులై
యలిబలముల్ వియోగిహృదయంబులు చూడఁగఁ దెచ్చినట్టి వె
న్నెలకొఱకంచులోయనఁగ నిండిన చీఁకటిమీఁద నింగిఁజు
క్కలు గనుపట్టెవచ్చి పొడకట్టె శశాంకుఁడు నంతఁ దూర్పునన్.

చ. చలువవెలుంగు రేమగఁడు జక్కవనెచ్చెలిజోడుకోడె చు
క్కలజవరాండ్రలో ననుపుకాఁడు జగంబులచూడిక్కవిందు చెం
గలువలకోరిదారి విలుకానికిఁ గూర్చినమామ పండువె
న్నెలగని చందమామ కడునింగిఁ జెలంగి వెలింగె నెంతయున్.

వ. అప్పుడవ్వారి చకోరలోచనలు లోచనగ్లాని మోచనంబులగు నమృతమరీచిరోచి
ర్వీచికాసేచనంబులకు నోచి పూచిన పొదరిండ్ల ముంగిళ్ల నభంగురస్వాదురసా
వలంబంబులగు ఫలంబులుం బ్రాసవంబులగు నాసవంబులుం గూర్చి కూర్చుండి
మొండొరులుపంచి యుపయోగించు నవసరంబున.

చ. జరఠ యొకర్తు కుంజగృహచంద్రశిలం గనుకూర్కుచుండఁ గ్రొ
వ్విరికలు ద్రావలేవదటవే ముదిచిల్కలకొల్కియంచుఁ జె
చ్చెరనొకకల్కిపోయి పొదచించినఁ బాన్పుఁగరంచె వెన్నెలల్
చొరఁబడి నిద్రనీరగుట చోద్యమె దానికినట్టి పట్టునన్.

క. నవ్వుచుఁ బసిండిగిన్నెలఁ । గ్రొవ్విరితేనియలు చెలులు గ్రోలిరి రావో
యువ్విళ్లూరక తుమ్మెద । జవ్వని నీవును నొకింత చవిగొనుదనుచున్.

చ. తెలి నును సోఁగవెన్నెలలఁ దేఱికొనం దనసీడఁ జూచి కు
త్తిలి మధుపాని చొక్కి సుదతీమణి యొక్కతె నీవు నింత నె
చ్చెలి చవిచూడవే యనినఁ జేకొన దింగని యాసవమ్ముపైఁ
జెలియరో యాసవమ్మగుట చిత్రము నీకనిపల్కె నల్కతోన్.

సీ. గుజ్జుమామిడిబావ గోరొత్తనీవు గాయని చేతఁ జెనకెఁ గయాళి యొకతె
లేఁబొన్నమనమండ లెస్సగా నగ నేర్తుఁ జూడుమా యనిన వ్వోఁ బ్రోడ యొకతె
గోరంటమఱఁదియ కొక్కనఁ జేర్తునిన్నంచుఁ గులుకుగుబ్బల నొత్తెఁ గలికి యొకతె
కంకేళితాత నీ కాలుద్రొక్కెదనంచుఁ బాదంబుపైఁ బెట్టె బాల యొకతె
యూర మధుమదమమరెఁ బుష్పాసవంబు । గ్రోలిన సుమాళమపుడు తత్కేళికలకుఁ
జూతపున్నాగ కురువకాశోకతరులు । నవ్వె నవ్వులు పువ్వులై నివ్వటిల్ల.

క. వెండియు బహువిధవిహరణ । పాండిత్యము నెఱపి నెఱపి బడలిక నవలా
పిండు తలిరాకుఁ బానుపుఁ । దండంబున నిదురసలుపు తదవసరమునన్.

క. ఇనరథతురంగహేషలు । వినవచ్చినఁ గెరలి గగనవీథికి లంఘిం
చెను పొడుపుఁగొండకేసరి । యనవేఁగురుచుక్క తోఁచెనంతం బ్రాచిన్.

క. ఇక్కువ గతిపతిపాలికి । జక్కవ జవరాలు చేర సంకేతరవం
బొక్కటియొసంగెనో యనఁ । గుక్కుటములు పక్కణములఁ గోంకృతి సలిపెన్.

ఉ. ఛాంకృతి దేవతానిలయ పంక్తిరటత్పటహాదికంబుచేఁ
గోంకృతి పట్టణాంగణ నికుంజకుటీ కృకవాకురాజిచే
ఝుంకృతి నిర్దళత్కమలషండ మదాళులచేఁ గలారవ
క్రేంకృతి శారికాపికశుకీవిహగాదులచే వినంబడెన్.

క. చదలఁ దొలుసంజకెంపులు । పొదలెం బ్రాభాతవాత పోతంబులచే
నుదయాచలవకుళవనీ । మృదులపరాగములు నెఱసి మెఱసిన భంగిన్.

సీ. కనిప్రాచి గొడ్డువీఁగంగ రత్నమువంటి పుత్రసంతానంబు పుట్టెననఁగ
బలభేది యర్చింప బ్రహ్మదేవుని వంటి యతిథి యభ్యాగతుండయ్యెననఁగ
నుదయాద్రి తలమీఁద నుంచుకో మేరువువంటి చుట్టము చేరవచ్చెననఁగ
మందేహ జయలక్ష్మి మనువాండ బంగారు కుండవంటి వరుండు కూడెననఁగఁ
గోమలారుణకిరణముల్ కుదురుకొనుట । సులభమై యెల్లరకుఁ దేఱిచూడవచ్చు
ననఁగ సుకుమార మండలంబనఁ దనర్చు । భువననయనంబు లోకబాంధవుఁడు మించె.

ఉ. ఎల్లరు సంతమేలుకొని యిందుముఖుల్ ముఖమజ్జనాదికం
బల్లనఁ దీర్చి వైకపుఁగఁ దులాంబరముల్ మణిభూషణావళుల్

మన్మెసరంబులున్ బరిమళంబులు దాతిచి ఋశ్యశృంగునిన్
దెల్లమిగాఁగఁ జూచి చనుదెమ్మని దూతికనంపి రంపినన్.

చ. అది చనిచూచివచ్చి విసుఁ డమ్మునితండ్రి విభాండకాఖ్యుఁ డ
మ్మృదుసలిలావనయ్యె ఫలమూలకుశాహరణార్థమేగినాఁ
డుదయమెగాకయుండ నిపుడొంటిగఁ జిక్కెఁ జనుండు నాఁగ న
మ్మదనుఁదలంచి కేల్మోగిచి మందరయానలు పోయి దవ్వులన్.

వ. పర్ణశాలా ప్రాంగణంబుననున్న ఋశ్యశృంగునిం జూచి తమలోన.

సీ. ఎంత గడ్డంబైన వింతలే దొసపరితీరుగా జవిరిదిద్దింపవచ్చు
నొసలివేలిమిబొట్టు మసిమీఁద మృగనాభి తిలకంబుబటువుగాఁ దీర్పవచ్చు
ధవళంబులైన దంతములపై వీడెంపుఁ గెంపు పెందళుకుగల్పింపవచ్చుఁ
బులితోలువిడిపించి జిలుఁగుదుప్పటిపురింగుల వల్లెవాటుమేకొలుపవచ్చుఁ
గోలునిగవేయుచోటనే కొమ్ముపుట్టి। చెఱచినదిగాని యెంతైనఁ జేయవచ్చుఁ
గడపటభుజంగవేషంబు వడసినప్డు। డుండుఁబో గండుమీఱి యిమ్మిండతపసి.

క. అనిన గుచుఁ జనఁగమునికని। యనుసరదేణీమృగాదనార్భకుఁడై మో
డ్చిన కేలుఁదానురాఁగా। మనఁలన్మునలనుచుఁదలఁచె మదినితఁడనుచున్.

వ. అవ్విలాసినులు వెఱఁగంది.

క. మగువలు మగలని యెఱుఁగఁడు। మృగములకోరసిలఁడేమి మిడిమేలమితం
డగపడునని తలఁచితి మే। నుఁగుఁగంబంబునకుఁ దివియ నుసిలితిమినుమీ.

గీ. ఐననగుఁగాక విడుతుమే పూనినట్టి। కెలసమున్నాఁడుగా మీనకేతనుండు
మదనుఁడనిచేరి ఘృతపక్వమరిచశకల। శర్కరాదిక మిళితభక్ష్యములుకొన్ని.

మ. ఇడిరమ్మౌని కుపాయనంబులు మనోభీష్టంబుగాఁ బూరియల్
వడలుంజక్కెర కజ్జికాయలును లాడ్వాలుచక్కెరల్ పూర్ణపుం
గుడముల్ గారెలు బెల్లమండెఁగలు నౌఁగుల్ కమ్మచాఁపట్లు నూ
టిడులున్ దోసెలునప్పముల్ సుకియలున్ హేరాళమై కన్పడన్.

క. ఫలములు జిహ్వాగ్రతపః। ఫలములుకొనివచ్చి సరసభాషాప్రౌఢిన్
బలికిరి చిలుకల కొలుకులు। పలుకులఁ గ్రంపుఁదళుకు పలుకులు గులుకన్.

ఉ. చాయలుదేరుమంజులకుచంబులు హృద్యము లిందుముఖ్యముల్
పాయని సౌఖ్యమీఁగలుగు పాటిరుచుల్ దళుకొత్తుమోవి పం
క్తియెడలేని ద్రవ్యము లభీష్టములైనవి యుందు నందుకొ
న్మోయి మునీంద్రచంద్రయని యుత్పలగంధు లొసంగిరయ్యెడన్.

క. ఇచ్చిన నవిమఁదిఁ గైకొని । మెచ్చితదీయామృతోప మేయోక్తులకున్
మచ్చిక సేయుచు డస్సలి । వచ్చిలతాంగులకు మానివరుఁ డిట్లనియెన్.

క. ఏమునిపుత్రులు మీశుభ । నామములెయ్యవియొ మీవనములెచ్చటనో
మీమేనుల సౌభాగ్యము । లేమని వర్ణింతు నెవ్వరిందఱుఁ జెపుఁడా.

వ. అని మఱియును.

సీ. స్ఫటికాక్షమాలికల్ చక్కని వివియంచు హారలతాపంక్తులంటి చూచు
హృద్యముల్ చోద్యంబు లీకమండలులంచుఁ దమిఁబయోధరములు నిమిరి చూచు
భసితాంగరాగ సంపద బాపురే యంచు నుడలిగంధపుఁబూఁత తడవి చూచు
నివి యపూర్వంబులైనవి వల్కలములంచుఁ బట్టుపుట్టంబులు ముట్టి చూచు
మణితములివ్వి యాశ్చర్యమగ్నబుద్ధిఁ । గాయసిద్ధిప్రభావంబు గాంచు దివ్య
తాపసులు వీరు వీరిమంత్రములు నేర్వ । వలయునని చేరి ప్రార్థించి పలుకఁ జూచు.

గీ. వెలఁదినవ్వులు మించు క్రొవ్విరులటంచు । నలకపంక్తులు షట్పదావలులటంచు
హారి కుచములు లికుచములంచు నెంచి । సతులు వనదేవతలటంచు మతిఁదలంచు.

సీ. బెళుకుఁజూపుల మించు కలికి కన్నులు గాంచి యుదుటు జింకలటంచు మదిఁదలంచుఁ
దిన్నని సన్నంపు నెన్నడుములు చూచి కొదమ సింగములంచు మదిఁదలంచుఁ
జికుర బంధాభోగ చకచకల్ వీక్షించి మదవచ్చమరులంచు మదిఁదలంచు
మందయానంబుల యందమాలోకించి మాతంగఘటలంచు మదిఁదలంచుఁ
గానియమ్మౌని రూపరేఖానితాంత । కాంత కాంతావయవ చింత యింతమైనఁ
బూనఁడా జన్మమృగచయానూన పరిచ । యక్రియాధీన మానసుండగుటఁ జేసి.

వ. ఇత్తెఱంగునఁ గురంగనయనాస్వరూపం బెఱుంగక మెలంగు సహజముగ్ధస్నిగ్ధ హృదయుండగు నత్తపోధనుని ధైర్యంబుఁ గనుంగొని.

సీ. మగలు మా భ్రూవిభ్రమముఁ గాంచినపుడెల్ల మరుఁడు సింగిణివిల్లమర్చియార్చుఁ
జూపఱు మాయారు సొబగు గన్నపుడెల్ల మారుఁడెక్కిడుఁ దేఁటినారి మీఱి
రసికులు మా చూపు పస గాంచినపుడెల్ల దర్పకుండరిఁ గూర్చుఁ దళుకుఁదూపు
సుగుణులు మా మోము జిగిగనునపుడెల్ల వలరాజు జళిపించుఁ దలిరువాలు
మున్ను మాకు సహాయుఁడై యున్ని నాళ్లు । మించు మదనుండు నేఁడాక్రమించవెఱచు
నితఁడు మముఁ జూడఁ డాల్మి పేడెత్తఁడీతఁ । డెంతవాఁడని చింతిల్లిరింతులాత్మ.

సీ. శ్రుతియోగ్యశబ్దసంహతు లుచ్చరింతుము మారసంజ్ఞారూఢి ధీరచూడు
మతనుశాస్త్రీయాస గతియెఱింగింతుము మముఁగటాక్షించు సంయమివరేణ్య

యనురక్తిగూడుమా యష్టాంగయోగవైఖరి గాఢముగఁ జూపఁగలము ధన్య
ప్రౌఢిఁ బరీక్షించు పంచాంగుళిన్యాస రచనావిధానమో యచలహృదయ
చదివితిమి పెక్కువిటయోగచర్యలెల్లఁ । దెలియుమీ మాఘనాగమకళలయందుఁ
గలుగుభేదంబులెన్నైనఁ దెలుపఁగలము । మీరహస్యంబులెఱిఁగింపుమీ మునీంద్ర.

ఉ. ఆసనబంధబంధుర సమాధియునింద్రియ నిగ్రహైకవి
ద్యానుముఖత్వముల్ బవనధారణశక్తియు మాకు నేర్పరా
దా సకలంబు మీరలిరహస్యముగా భవదంఘ్రిసేవ ని
చ్ఛాసముదగ్రతం బరమసౌఖ్యము గాంచెదమో తపోధనా.

క. అనిపాడి రపుడు నృత్య । ధ్వని కేకికులేంద్రముల్ ద్రవత్పాషాణం
బును నిశ్చేష్టకురంగం । బును మూకీకృతపతంగమును గా నచటన్.

మ. అకళంకేందుముఖీశిఖామణి యొకర్తాలాపముల్ చేసె గా
నకళాదేవత వోలెఁ బల్లవిత వీణాదండకాండంబుఁ గో
రకితస్థాణువుఁ గా జగత్త్రితయముల్ రాగాబ్ధి నోలాడ గా
యకవేళాదిసమస్తదోష పరిహారాకుంఠకంఠధ్వనిన్.

ఉత్సాహ. భామలిట్లు పాడ నా తపస్వి యమ్మునీశ్వరుల్
సామవేదపాఠగాఢ చాతురీధురీణులౌ
రా మహాత్ములంచు వీరి రమ్యవిద్య నేర్చెదం
బ్రేమ నంచు సఖ్యమాచరించ నెంచు నంతటన్.

చ. అణునిభమధ్యలాక్రియలు నాపరిభాషలు నొప్పఁ జిందు జ
క్కిణికొరవంజి మేళములఁ గేళికసల్పిరి దేవతానటీ
మణులకు బొమ్మఁబెట్టుక్రియ మద్దళతాళనినాదపద్ధతిన్
రణదురురత్ననూపుర ఝణంఝణముల్ మెఱయం బదాహతిన్.

క. ఆకమలాస్యల లాస్యక । లాకలనావేశ కౌశలవిలాసము లా
లోకించి యాతపోధన । లోకాగ్రణి యిట్టులాత్మ లోనందలఁచెన్.

శా. బాలోన్మత్తపిశాచలీలలఁ బరబ్రహ్మానుసంధాన వి
ద్యాలబ్ధిన్ హరిభక్తులౌ మును లమందానంద నిర్మగ్నులై
హేలానర్తనగీతులం మెలఁగుచుం గ్రీడాగునన్ వారెకాఁ
బోలున్ వీరని యమ్మహామహుఁడు సమ్మోదంబు నొందెన్ మదిన్.

వ. అని తలంచు నమ్మునిముఖ్యునకు నాత్మసఖ్యాభిముఖ్యంబు కలుగుట గనుంగొని లతాంగులిట్లనిరి.

క. మాయాశ్రమంబు లంగజ । మాయాశ్రమముల్ హరించుమాబడిరమ్మా
మాయూరులింతడాసినఁ । బాయకయుండెదవు నీతపంబీడేరున్.

క. విందారగింపవిచ్చే । యందగుమాగీములందునని మునిజనకుం
డందులకు రాకమునుపే । యిందుముఖుల్ మానిఁగొంచు నేగిరివేగన్.

క. చనిరోమపాదురాజ్యం । బునకు ననావృష్టిదోషము దొలంగఁగరం
బనుకూలవర్షమొదవం । గనునర్చెన్ మార్గపశముగన్నిల్పియటన్.

సీ. ఇట్లనావృష్టిమాన్పమానీంద్రురాక । రోమపాదధరిత్రీశ్వరుండుమెచ్చి
తన తనయశాంతపేరికాంతాలలామఁ । బరిణయమొనర్చెనాలోక పావనునకు.

మ. క్షణదాధ్యక్షసుపర్వవృక్ష బలిశిక్షాదక్షదానాఢ్య దా
రుణదర్పప్రతిపక్ష భూభృదటవీరూక్షాతిఘోరాశుశు
క్షణి భూరక్షణ దక్షిణస్ఫుటకటాక్షానిత్య సత్యక్షమా
గుణహర్యక్ష సదృక్షశౌర్య సమరక్షోదక్షసుప్రాభవా.

క. పూర్వాదిపుణ్యరాజా । ఖర్వకథాగతి విబోధకవిహారసగ
ర్వోర్వఖురటంక చూర్ణిత । సర్వాహితవీరమకుటచయ ఘటితమణీ.

మాలిని. తరణిసదృశతేజా ధాతృతారాజరాజా
గురుబుధసురభూజా కుంభినీరాజరాజా
సరసగుణసమాజా శాత్రవాంభోజరాజా
నరవరవినుతౌజా నైపుణీభోజరాజా.

గద్య. ఇది శ్రీమ దొంటిమెట్ట రఘువీరశతకనిర్మాణ కర్మఠజగదేకఖ్యాతి ధుర్యాయ్యల రాజు తిప్పయమనీషి పర్వతాభిధాన పౌత్రాక్కయార్యపుత్ర పరిశీలితసమిద్ధ రామానుజమతసిద్ధాంతమర్మ ముమ్మడి వరదాచార్యకటాక్షవీక్షాపాత్ర హృదయ పద్మాధిష్ఠిత శ్రీరామభద్ర రామభద్రకవిప్రణీతంబయిన రామాభ్యుదయ మహా ప్రబంధంబునందు ద్వితీయాశ్వాసము.

ధర్మగుప్తము.

ద్విపదకావ్యము.

నాచూచునదియెల్ల నామరాజ్యంబ
యీచక్కినాకుమాఱెవఁడు లేఁడయ్యె. ౧.
అరయ నీదీవిలో నలవార్ధిదాఁకఁ
దిరుగుపక్షిమృగాళి తెలియ నాసొమ్ము. ౨.
ఐనసంతోష మింతైనను దైవ
మా నాకు లేదయ్యె మదిలోఁదలంప. ౩.
ఔ నైవానప్రస్థమా! యోగులెల్ల
నీ వెద పీవనియెడు సౌఖ్యమేది? ౪.
ఈగీతనడవిలో నేలుటకంటె
నూరిలోఁగాపునై యుండుటమేలు. ౫.
నాకంటఁబడఁడయ్యె నరుఁడొండుచూడ
నీకాటిలోన నే నేకాకినైతి. ౬.
ఎలమి మానిసిపల్కులే విందమన్నఁ
గలనైన లేవయ్యెఁ గటకటా నాకు. ౭.
పలుకు లేవిన్నంత పలువిధంబులను
నులికెదఁ దద్దయు నుల్లంబులోన. ౮.
ఇందుగల్గు మృగంబు లెఱవనఁబోక
బొంతొందనిల్చి నాప్రోల నగ్గనెడు. ౯.
అవి మానిసిని గానవయ్యె మున్నెందు
నవనియీమచ్చిక యాశ్చర్యకరము. ౧౦.
ఓ జనసంఘమా! యోచెల్మి! ప్రేమ!
తా జనులకుమిన్ను దైవంబొసంగె. ౧౧.
అల గువ్వకునుబోలె నక్కటతెక్క
గలిగెనే మిముపేగఁ గాంతునుగదవె. ౧౨.
నలిధర్మములుచేసి నామనోవ్యథల
వులఁబాపి వైచెదఁ బొఁదొందఁ గదవె. ౧౩.

మన్ననఁ బెద్దల మాటు గైకొంచుఁ
చిన్నలతో సంతసింతునుగదవె. ౧౪.
ధర్మముల్ దలఁపంగ దవ్వయ్యె నాకు
ధర్మశబ్దార్థంబు తలపోయనౌర. ౧౫.
కనకంబుకంటెను గడువిద్యగలదు
వినురత్నములకంటె విద్యాధికంబు. ౧౬.
ధర్మగుప్తాఖ్య వృథాయయ్యె నాకుఁ
గూర్మిభక్తినిబోవఁ గోవెలలేను. ౧౭.
తగయజ్ఞముల కుపద్రష్ట లేఁడయ్యె
నిగమాంతవాక్యముల్ సేవినలేవు. ౧౮.
హరిభజనము సేయ హరిదినమందు
నరుఁడొండు లేఁడేమనంగలదింక. ౧౯.
నట్టేటిలో నట్లు నాయోడముంచి
యిట్టునన్ బట్టైచి యేగినయట్టి. ౨౦.
వాయుపుత్రా మాసీమ వార్తలు తెమ్ము
ఆయూళ్లు చూచుభాగ్యంబబ్బకున్న. ౨౧.
నదికారణంబుగా హా వాయుదేవ
మదిలోనఁగలవంత మానెదఁగొంత. ౨౨.
నన్నడిగెదరొక్కొ నాచెలులెల్ల
నన్నుఁదలంతురే నాచెలులెల్ల. ౨౩.
చెలులున్నవారంచుఁ జెప్పుమా నాకుఁ
చెలులున్నవారంచుఁ జెప్పితేఁజాలు. ౨౪.
అలవారిఁజూచు భాగ్యము నోచనైతి
నిలనని మానకు మీవార్తచెప్ప. ౨౫.
మతికెంతవేగంబు మహిలోనఁగలదు
అతులితంబది చూడ నలదానితోడఁ ౨౬.
బురుషుఁగానేరవు పుడమిలోసూర్య
కరజాలవేగంబు గాడ్పువేగంబు. ౨౭.
మదిలోనఁదలఁచిన మాత్రాననిప్పు
డదిశ మాదేశంబు నందుంటిగంటి. ౨౮.

అక్షరి యంతటిలోన హాస్మృతివచ్చి
యమగంటఁజేసె నాయాశలనెల్ల. ౨౯.
ఆయినసందలి పక్షు లవెగూళ్లఁజొచ్చె
శయనించెమెకములు చక్కనిగుహల. ౩౦.
విశ్రాంతిగలద యీవిపినంబునందు
విశ్రాంతిగననాదు విడిదికేఁజనెద. ౩౧.
ఎందున్న భగవంతు కృపయుండుదాని
చందంబుతలఁప నుత్సాహంబుపుట్టు. ౩౨.
కష్టంబులెల్ల సుఖంబులైతోఁచుఁ
దుష్టాంతరంగంబు తోడనవచ్చు. ౩౩.
కావునలోకేశుఁ గరుణాసముద్రు
భావించియిద్ధని వసియించువాఁడ. ౩౪.

తాడూరి - లక్ష్మీనరసింహారావు.

కృతివిమర్శనము.

మర్మశాస్త్రము.—మదరాసు హైకోర్టువకీలు ఆర్ - వెంకటసుబ్బారావు పంతులవారిచే రచియింపఁబడినది. గ్రంథకర్తగారితావున దొరకును. తపాలాకర్చుసహా వెల రు. ౨—౪—౦.

పైని చెప్పఁబడిన గ్రంథము మా కార్యస్థానమునకుఁ బంపఁబడినది. ఆఱు అధ్యాయముల గ్రంథము. ప్రథమాధ్యాయమునందు జననమర్మములఁగూర్చియు, ద్వితీయాధ్యాయమున బాలపోషణమర్మములనుగూర్చియు, తృతీయాధ్యాయమునం దాయుర్వృద్ధి మర్మములనుగూర్చియు, చతుర్థ పంచమాధ్యాయములందు దాంపత్య సంభోగమర్మములను గూర్చియు, షష్ఠాధ్యాయమున మనోమర్మములగూర్చియు వ్రాయఁబడియున్నది. ఈ గ్రంథమునుగూర్చి పరిశీలించి చూచినచో జనులకత్యంతోపయుక్తముగానుండవచ్చును. మర్మస్థానముల విషయమైన ముఖ్యాంశములు సర్వసామాన్యముగాఁ దెలియకయుండుటచే గలుగు చెడుగులు ఏతద్గ్రంథ పరిశోధనచే గొంతవరకు నివారణ కావచ్చునని మేము నమ్ముచున్నాము. గ్రంథశైలి సర్వసామాన్య గ్రాహ్యముగానే యున్నది. ఈగ్రంథకర్తగారు దేశక్షేమాభివృద్ధికై విశేషముగా పాటుపడుచున్నారనుట

కొంతమాత్రమును సందేహము లేదు. స్వదేశస్థులందఱును గ్రంథకర్తగారికిఁ బ్రోత్సాహము గలిగించి వారి యుద్యమములను నెరవేర్చుటకుఁ బ్రయత్నించెదరని నమ్ముచున్నాము.

శ్రీమదిన సుభద్రమ్మయ్యగారిచే రచింపఁబడిన కావ్యములు. మొదటిభాగము మాకుఁజేరినది. ఈగ్రంథము గ్రంథకర్తగారి మేనల్లుఁడగు ఘనతకెక్కిన శ్రీ.రాజా గోడే నారాయణగజపతి రాయనింగారు సి-ఐ-ఇ-గారిచేత ముద్రింపింపఁబడినది. అవతారికయందు గ్రంథకర్తగారివిషయమై క్రింద చెప్పనరీతిని వ్రాయఁబడియున్నది. "మద్గ్రంథసంభారమును పరిశీలించునపుడు మద్వంశజాతయగు శ్రీమదిన సుభద్రయ్యమ్మచే రచియింపఁబడినకావ్యములు లిఖించియున్న తాళపత్ర పుస్తకము నాకుఁ గానంబడియెను. ఈమె నా పితామహుని జ్యేష్ఠదుహిత. ఈమె ౧౭౮౧ వ సంవత్సరమునందు జనించె. ప్రిన్సిపల్ సదరమీనుగానుండి రాజకీయ కార్య నిర్వాహమునకుఁగాముసుమున్న సీ. యస్. ఐ అనుబిరుదాంకమును శ్రీ శ్రీ శ్రీ మహారాణిగారి వలనఁ బొందినవారిలో నొకరై ప్రసిద్ధికెక్కిన మదిన జగ్గారాయలవారికిఁదల్లి." శ్రీగజపతిరాయనింగారివిషయమై మాపత్రికలో నిదివరకు వ్రాసియున్నాము. గ్రంథకర్తగారి శైలి మృదువై మధురముగానున్నది. ఈమెశైలి నుదాహరించుటకై కొన్నిపద్యంబులీక్రింద బొందుపరుచుచున్నాము.

సీ. పల్లవంబులమీరు పాదయుగ్మముతీరు భుజగంబులనుగెల్చు భుజయుగంబు
 వాకేంపు చెలువు నిరాకరించును సోము కమలంబులను గేరుఁ గన్నుదోయి
 బంధుజీవముఠీవిఁ బరిహసించును మోవి కాంచనపుష్పంబు మించునాస
 మదనునిధర్మంబు నదలకించునుబోమల్ ముకురంబులనుబోలు ముద్దుచెక్కు-
 లందమగు నీదురూప మెల్లపుడునామ! మానసంబునబాయను మతువవశమె
 చారువై శాఖపురధామ జగ్గరాయ! దాసహృదయాబ్ధి సోమకోదండరామ.

శా. వీసంబైన వివేకముఙ్ సుగుణముఙ్ విజ్ఞానమాచారముఙ్
 వాసిఙ్ బుణ్యము నేనెఱుంగను మనోవాక్కా-య కర్మంబులఙ్
 దాసిఙ్ నన్నుతరింపఁజేయుటకు నైదాక్షిణ్యభావంబుతో
 శ్రీసారంబగు భక్తియుక్తులిడవే సింహాచలాధీశ్వరా.

చ. దయగలవాఁడవంచు మునుదానవరాజకుమారకుఙ్ గరిఙ్
 రయమునఁగాచితంచు బుధరంజన శీలుఁడవంచు నాశ్రిత
 ప్రియుఁడవటంచు నీశరణు ప్రేమను బొందితి భక్తవత్సలా
 నయమునగారవించు కృప నఙ్ రఘునాయక దీనపోషకా.

క. నిద్దపుగజ్జెలుమ్రోయగ! ముద్దులుగుల్కగనునీవు మురిపెమువదరఙ్
 తద్దయుఁ బాలిమ్మనుచును! రద్దుగఁగవ్వంబువట్టి లాగితికృష్ణా.

శ్రీ వెంకటగిరి రాజా గారికుటుంబము. (సంపుటము-౪. ౨౦౦-పుట శేషము.)

కుమార యాచమనాయుఁడు గారి తండ్రిగారగు బంగరుయాచమనాయుఁడు గారు ఢిల్లీచక్రవర్తియగు మహమ్మదు అజీజుద్దీన్ ఆలంఘర్ పాసీగారివలన 'రాజా పంచ హజారీమన్ సబ్ దార్' అను కితాబునొంది, దరిమిలాను నైజామ్ అఘూఫ్ జా గారి కుమారుఁడగు నిజామల్లీఖాన్ అఘూఫ్ జీపాసీ అనువారివలన తమ శక్తిసామర్థ్యాది గుణాతిశయములనుబట్టి 'సాద్ హజారీమన్ సబ్ దార్' అను పట్టమునొంది పిమ్మట జలాలుద్దీన్ సుల్తాన్ ఆలీఘర్ పాలమ్ చక్రవర్తిగారివలన 'బహదర్' బిరుదాంకితము నొందెను.

బంగరు యాచమనాయుఁడు గారి తండ్రియును, కుమారయాచమనాయుఁడు గారి పితామహుఁడునునగు సర్వజ్ఞకుమారయాచమనాయుఁడు గారికి వారితండ్రిగారు చేసిన మెహనతులక్రింద, సర్వేపల్లి, నెల్లూరు, రాపూరు, వెంకటగిరి (సర్వేపల్లి సర్కార్ లేక జిల్లాలోనిది) కాళహస్తి, సత్యవేడు, చన్నర్ గూడూరు, తిరుపతి, సాగత్తూరు, (చంద్రగిరి సర్కారులోనిది), కిష్ణుకంచి, కరంగుళి, మోసన్ వాక్ (కంజీవరము సర్కారులోనిది) అను పండ్రెండు తాలూకాలును, సాద్ హజారీమన్ సబ్ దార్, సాద్ హజారీసవారిలమన్ సబ్ (అనఁగా ౬౦౦౦ పదాతులకును ౬౦౦౦ రౌతులకును సేనానాయకుఁడు అను బిరుదులు నియ్యఁబడెను.

పైన చెప్పఁబడిన తాలూకాలు ౧౦, ౧౩, ౦౪, ౬౨౫ దాములు అనగా రు ౨౫,౩౨,౬౧౫—౧౦—౦ (ఒకరూపాయికి ౪౦ దాములు) శిస్తురాదగినవై యున్నవి. రాజా సర్వజ్ఞకుమార యాచమనాయుడు గారు వెంకటగిరిలో ఆన ౧౬౬౬ సంవత్సరము శాలివాహనశకము ౧౬౧౭ నకు సరియైన భావనామ సంవత్సరములోఁ బట్టాభిషిక్తులైరి. అదిమొదలు వారిసంతతివారు వెంకటగిరిలోనే నివసించుచున్నారు.

సర్వజ్ఞకుమార యాచమనాయుఁడుగారి పౌత్రుఁడగు కుమార యాచమనాయుడుగారు ౧౭౦౪ సంవత్సరము మార్చినెల ౧౭ వ తేదిని మృతినొందిరి. ఆయనయనంతరము వారి దత్తపుత్రులగు బంగరు యాచమనాయుఁడుగారు ఆన ౧౭౦౪ సంవత్సరము మేయి నెల ౨౬ వ తేదికి సరియైన రాక్షస సంవత్సర వైశాఖ బహుళ విదియనాఁడు సింహాసనాసీనులయిరి.

తమ పాలకతండ్రిగారివలన పరిపాలింపఁబడుచున్న తొమ్మిది తాలూకాలను వశపరచుకొని, బంగరు యాచమనాయుఁడు గారు సాగత్తూరు తాలూకాలోఁ జేరిన నిలుజల్లిగ్రామములో ఘనతకెక్కిన మదరాసు గవర్నరుగారగు సర్ తామస్ మన్రో ప్రభువుగారికి విశేష వైభవముతో విందుఁజేసెను. ఆయన ౧౭౪౭ సంవత్సరము ౨౫ వ డిసెంబరు తేదికి సరియైన ప్లవంగసంవత్సర మార్గశిర బహుళచవితినాఁడు లోకాంతర

గతులయిరి. ఆయన కుమారులగు కుమారయాచమనాయుఁడుగారు వెంకటగిరి సంస్థానాధిపతులలో మిగుల వాసిగాంచి తమ పెద్దకుమారునికి రాజ్యమునిచ్చివేసెను. ౧౮౪౮ సంవత్సరము ఫిబ్రవరు నెల ౧౮ వ తేదికి సరియైన ప్లవంగసంవత్సర మాఘశుద్ధ చతుర్దశినాడు జరపఁబడిన వారి పట్టాభిషేక మహోత్సవకాలమందు బ్రిటిషు దొరతనమువారొక ఖిలటునిచ్చిరి. పూర్వులవలెనే ఆయన తన తాలూకాలలో సత్రములు, హిందూదేవాలయములు మొదలగువానిని కట్టించి, విశేషముగా ద్రవ్యము సెలవొసఁగి గయ, బృందావనము, గోవర్థనము, గోకుల, కాశి, జగన్నాధము, రామేశ్వరము, కంచి, శ్రీరంగము, మధుర, ప్రయాగ మొదలగు దివ్యక్షేత్రముల సందర్శించి కృతార్థుఁడయ్యెను. బ్రాహ్మణులకు నమితమైన ద్రవ్యము నిచ్చుటయేకాక, తమ పూర్వులవలెనే వారికి తాలూకాలనుకూడ దానముచేసినట్లు చెప్పఁబడుచున్నది.

౧౮౬౪ వ సంవత్సరము మేయినెల ౧ వ తేదిని నెల్లూరు వైద్యశాలలోని ఔషధసేవకులకు నన్నవస్త్రాదులనిమిత్తము సాలు ౧-కి ౧౮౦౦ రూపాయిల నిచ్చుటకు వాగ్దానముఁజేసి బంగాళా దేశములోఁ గలిగిన క్షామమునకు ౨౦,౦౦౦ రూపాయల చందానిచ్చెను. ౧౮౬౬ వ సంవత్సరములో నాయనకు దొరతనమువారు సి- యస్- ఐ- పట్టమునిచ్చిరి. శ్రీ మహారాజ్ఞి చక్రవర్తినిగారివలన వారికి జేయఁబడిన గౌరవసూచనార్థముగా మదరాసులో మణిగారుసత్రమునకు సమీపమున తమపేరుపెట్టి యొక గృహమునుకట్టించి యా సత్రపుటధికారులచేతికి దగిన ద్రవ్యమునిప్పించి ప్రతిదినము నూరుమందికి అన్నదానముజేయుటకును ఇంకొక నూఱుమందికి బియ్యమిచ్చుటకుఁ గ్రమమైన యేర్పాటులను శ్రీ రాజాగారు చేయించిరి. కొన్నిదినములవరకును అందులకును గావలసిన ద్రవ్యమును శ్రీరాజాగారు తమ బొక్కసమునుండి యిప్పించుచు ౨వ భాగ ౧౮౭౦ సంవత్సరమునందు సత్రాధికారులకు లక్షరూపాయల గవర్నమెంటు సత్రములనిచ్చి అందులవడ్డి సదరుకర్చులక్రింద నుపయోగపరుచుటకు సెలవొసంగెను. ప్రజల విద్యాభివృద్ధికై శ్రీ రాజాగారు వెంకటగిరిలోనొకటియు నాయుఁడుపేటలోనొకటియు హూణాంధ్రభాషలనుగఱపు పాఠశాలలను స్థాపించి ౧౮౭౨ సంవత్సరమువరకు వాని పరిపాలన తాము స్వయముగానే చేయుచుండి ఆసంవత్సరము ఏప్రిల్ నెల ౧ వ తేదిలగాయతు ౧౮౭౧ సంవత్సరపు ౪ నెంబరు మదరాసు చట్టమునననుసరించి సదరు పాఠశాలలును అందలి సామాను లోకల్ ఫండుబోర్డువారి యాధినముజేసెను. శ్రీ రాజాగారు కాశీకి నాలుగవసారిపోయినపుడు అచ్చట ప్రతిదినమును ౨౫౦ మంది యవధ్యులకునన్నమొసఁగుటకొక బీదగృహమును స్థాపించిరి. ఆప్రదేశమందిట్టి మహోపకారము జేసినందుల కచ్చటిప్రజలు శ్రీ రాజాగారికి మిగుల కృతజ్ఞులైయుండిరి. ౧౮౭౦, ౧౮౭౫ సంవత్సర

ములలో ఘనతకెక్కిన శ్రీ యెడింబరో ప్రభువుగారిని, ప్రిన్స్ ఆఫ్ వేల్సుగారిని సందర్శించుటకై చెన్నపట్టణమునకుం బోయి అప్పుడు జరిగిన దరబారులను వీక్షించిరి. ప్రిన్స్ ఆఫ్ వేల్సుగారు బొంబయినగరములో నోడదిగినదినమున వెంకటగిరిలో మిగుల వైభవముతో శ్రీ రాజాగారుత్సవము చేయించిరి. ఆ మరుచటిదినమందనగా ౧౯౦౫ సంవత్సరము నవంబరు నెల ౯వ తేదిని రాజాగారచ్చట బీదలసత్రము నొకదానినిగట్టించిరి. వారి సంస్థానములో రాబడిన క్షామమునుగూర్చి తగినప్రయత్నములు చేసికొనుటకు తమ ప్రజాపాలనవిషయమై తగినయేర్పాటులను చేసికొనుటకును వెంకటగిరిలోనే యుండుటకు దొరతనమువారివలన సెలవునొందినందున ఢిల్లిలో జరిగిన రాజదర్బారునకు శ్రీ రాజాగారు పోవుటకు వీలుచిక్కినదికాదు.

శ్రీ రాజాగారికి ఉత్తరప్రత్యుత్తరములెట్లు జరుపవలెనో దానినిగూర్చి వారికిని దొరతనమువారికిని విశేషముగా చర్చ జరిగినపిమ్మట "శ్రీరాజా వెలుగోటికుమారయాచమనాయుఁడు బహదర్ సి-యస్-ఐ- పంచహజారీమనసబ్‌దార్, రాజా ఆఫ్ వెంకటగిరి" అని యుత్తరప్రత్యుత్తరములు వ్రాయుటకు దొరతనమువారియ్యకొనిరి.

శ్రీ రాజాగారికి నాంధ్రభాషయందు మిగుల పరిశ్రమగలదు. వేదశాస్త్రపురాణాదులయొక్కయు, భగవద్గీతలయొక్కయు సారములను గ్రహించుటకు వారు విశేషముగా శ్రమపడిరి. శాలివాహనశకాబ్దము ౧౮౫౩ నకు సరియైన ప్రమోదూత (౧౯౩౦) సంవత్సరమునందు ఆంధ్రవచనకావ్యములో రెండు వేదాంతగ్రంథములను వ్రాసిరి. ఆ రెంటియందును శ్రీ రాజాగారు, భగవంతుని యుత్పత్తియు, జగమత్పత్తికారణములును మొదలగు వేదాంతవిషయములగూర్చి చర్చచేసియున్నారు. అందులో నొకదానియందు వేదములనుండియు, గీతలనుండియు సహేతుకములైన యభిప్రాయలను చేటపరచి పైనచెప్పఁబడిన యంశములకు సమాధానములువ్రాసి దానిపేరు "పార్థసంగ్రహము" ని పేరుపెట్టిరి. రెండవదానిపేరు "సారాంశపంచకము." ఇందులో వేదములు, గీతలు మొదలగు గ్రంథప్రామాణికము ననుసరించక తమచే బుద్ధినిబట్టి తర్కించి పైనచెప్పఁబడిన యంశములనుగూర్చి తమ యభిప్రాయములను వెల్లడిచేసిరి.

శ్రీ రాజాగారికి నేడుగురుపుత్రులును, ఒకకొమార్తెయుగలరు. రెండవకుమారుఁడగు శ్రీ రామకృష్ణయాచేంద్ర బహదర్ గారిని లేటు శ్రీ పిఠాపురం జమీందారుగారగు సూర్యారాయనింగారికి దత్తతజేసిరి. మూడవకుమారుఁడగు శ్రీరంగ మన్నార్ కృష్ణచేంద్ర బహద్దరుగారిని బొబ్బిలిరాణీగారికి దత్తతచేసిరి. నాలుగవకుమారుఁడగు సితకృష్ణయాచేంద్రబహాదర్ గారిని బట్‌ప్రోలు రాజాగారికి దత్తతచేసిరి. తక్కిన ౬ వెంకటగిరిలోనేయుందురు. పెద్దకుమారుఁడగు శ్రీరాజా గోపాలకృష్ణ

యాచేంద్రబహదరుగారు ప్రస్తుతమందు వెంకటగిరి సంస్థానాధీశ్వరులయియున్నారు. అయిను, ఆఱు, ఏడవకుమాళ్లు శ్రీ ముద్దుకృష్ణయాచేంద్ర శ్రీ వెంకటకృష్ణయాచేంద్ర శ్రీ వేణుగోపాలకృష్ణ యాచేంద్ర బహద్దరుగార్లు వారిసోదరునియొద్దనేయున్నారు. వీరి సహోదరియగు శ్రీ లక్ష్మివెంకమ్మగారిని శ్రీరాజా చెలికాని జగన్నాథరాయణింగారి తృతీయ పుత్రులగు శ్రీరాజా వెంకటగోపాలరాయణింగారికిచ్చి ౧౮౭౫ సంవత్సరము ఆగష్టు నెలకు సరియైన యువసంవత్సర శ్రావణశుద్ధ విదియనాడు వివాహమహోత్సవ మొనరించిరి. శ్రీరాజాగారు ౧౮౭౫సం నవంబరు ౨౦ తేదిని తమయల్లునికి చెంగల్పట్టుజిల్లా తిరువళ్ళూరుతాలూకాలోఁజేరినట్టియు, తమవలన ౧౮౭౨వ సంవత్సరము ఏప్రిల్ ౧౮ తేదిని లాల్ పేట వెంకటకృష్ణమ్మనాయుడిగారివద్ద కరీదుచేయఁబడినట్టియు,తిరుపూరు ముఠాస్వాధీనపరచి తమయల్లుని మగసంతతివారందరును సదరు ముఠాను అనుభవించుటకు దానపట్టా వ్రాసియిప్పించిరి. ఆ సంవత్సర శ్రావణశుద్ధ షష్ఠినాడు ప్రథమ పుత్రులగు శ్రీరాజా గోపాలకృష్ణయాచేంద్ర బహదరుగారికి తంగెళ్లమూడి జమీందారు వారగు శ్రీ సింహాద్రి అప్పారావుగారి కుమార్తె శ్రీ లక్ష్మివెంకమ్మగారినిచ్చి వివాహమ చేయించిరి. ఈరెండువివాహములు అత్యధికవైభవముతో వెంకటగిరిలోజరిగినవి.

శ్రీరాజా వెలుగోటి కుమారయాచమనాయుడు బహదరు పంచహజారీ మనసబ్ దారు, సి- యస్- ఐ గారు ౧౮౪౮ వ సంవత్సరము ఫిబ్రవరి ౧౪ వ తేది మొదలు ౧౮౭౮ సంవత్సరము అక్టోబరు ౨౫ వ తేదివరకు పరిపాలించి ౧౮౭౯ సంవత్సరము మార్చి నెల ౩ వ తేదిని రాజ్యమును పెద్దకుమారునికి వదలివేసిరి. యువరాజుగారి యభిషేకమహోత్సవము విశేషమైన వైభవముతో జరుపఁబడినది. ఆకాలమునందు సంస్థానమర్యాదల ననుసరించి దొరతనమువారు ,,మహాతలిఖిల్లత్" (అనగా రెం కచోబీశల్లాలును, ఒక తలపాగయు, ఒక కమ్మలుబంమును, రెండు కీఁఖాబ్ శలును) బహుమతినొసఁగిరి. యువరాజుగారికి చెంగల్పట్టు డిప్యూటీకలెక్టరు దొరతనమువారి తరఫున సదరు బహుమతిజేసినప్పుడు దొరతనమువారిని రాజు మృదుమధురభాషలతో మిగుల కొనియాడి శ్రీ మహారాజ్ఞిగారికిని, మదరాసు గవర్న గారికిని వందనములొనర్చిరి. ఆసమయమునందు గౌరవసూచకముగా దర్బారు చేయఁ బడినది. ౧౧ ఫిరంగులు కాల్పఁబడినవి. వారితండ్రిగారు దైవభక్తితోఁ గాలము సుమారు సంవత్సరము క్రిందట పరలోకగతులయిరి.

ACKNOWLEDGMENT.

॥శా॥ శ్రీ		రు. అ. పై.
,	మే-రామచంద్రరావుగారు బరంపురము.	... ౩- ౦- ౦
,	సెక్రటరీ రీడింగురూము తిరుపతి.	... ౧- ౦- ౦
,	యన్-చలవయ్యంగారు బియే బియల్ హెూలానర్సిపూరు.	... ౩- ౦- ౦
,,	డి- వెంకటకృష్ణారావుగారు మద్రాసు.	... ౩- ౦- ౦
,,	శ్రీదామెరవెంకట్రాయనింగారు పాలతేరు.	... ౩- ౦- ౦
,,	యమ్- సుబ్బారావు పంతులుగారు అమలాపురము.	... ౩- ౦- ౦
	యే- శ్రీనివాసాచార్యులుగారు కొడమూరు.	... ౨- ౨- ౦
	బి- వెంకమ్మగారు డిటో.	... ౨- ౨- ౦
	బి- వేణుగోపాలంగారు ఆకిరిపల్లి.	... ౩- ౦- ౦
,,	డి- తిమ్మరాజుగారు కాకినాడ.	... ౩- ౦- ౦
,,	యమ్- ముత్యయ్యగారు తణకు.	... ౩- ౦- ౦
,,	బి. శాపిరాజుగారు పంద్రాక	... ౩- ౦- ౦
,,	సి- యచ్- కృష్ణయ్యగారు చామర్లకోట.	... ౨- ౬- ౦
,	యణ్-యస్- వెంకటాచార్యులుగారు చోడవరము.	... ౩- ౦- ౦
,,	యన్ నరసింహాచార్యులుగారు పెద్దాపురము.	... ౨- ౧౨- ౦
,,	బొడ్డు వెంకప్పగారి బంగారుశెట్టిగారు విజయనగరము.	... ౫- ౦- ౦
,,	యే- ఐపేజ్‌గారు రాజమండ్రి.	... ౪- ౬- ౦
,,	ఆర్- వెంకటసుబ్బారావుగారు మద్రాసు.	... ౩- ౪- ౦
,,	జి- చిరంజీవిరావుగారు భీమునిపట్నము.	... ౩- ౦.
,,	యమ్- వెంకట్రాయుడుగారు తణుకు.	... ౩-
,,	సెక్రటరీ రీడింగురూము రేలంగి.	... ౩-
,	కె. వెంకటరెడ్డిగారు రాజమండ్రి.	... ౨-
,	శ్రీమత్ తిరుమలై నల్లాన్ చక్రవర్తి శ్రీనివాసవెంకటాచార్యులు అయ్యవార్లుగారు చోడిమెళ్ళ	౨-

రాజమహేంద్రవరములోని శ్రీవివేకవర్ధని కార్యస్థానమున వెలకుదొరకు పుస్తకములు.

	రు.	అ.	పై.
నీతిచంద్రిక, విగ్రహము. (హితోపదేశమునను సరించి కరిగి తెలిసిన వ్రాయఁబడిన వచనకావ్యము.)	౧-	౨-	౦
నీతిచంద్రిక, సంధి. (విగ్రహముయొక్క తరువాతి భాగముగు న వచనకావ్యము)	౦-	౬-	౬
※రాజశేఖరచరిత్రము.	౧-	౨-	౦
సత్యరాజాపూర్వదేశయాత్రలు, మొదటిభాగము. ...	౦-	౬-	౬
※సత్యరాజాపూర్వదేశయాత్రలు- రెండవభాగము.-	౦-	౬-	౬
అభిజ్ఞానశాకుంతలము- (కాళిదాసుని నాటకమునకు తెనుఁగు) ...	౦-	౧౩-	౦
రత్నావళి. (శ్రీహర్షదేవ విరచితమైన సంస్కృతనాటకమునకు తెనుఁగు)	౦-	౬-	౬
మాళవికాగ్నిమిత్రము. (కాళిదాసప్రణీతమైన నాటకమునకు తెనుఁగు)	౦-	౬-	౬
ప్రబోధచంద్రోదయము. (కృష్ణమిశ్రవిరచిత సంస్కృతనాటకమునకు తెనుఁగు)	౦-	౮-	౬
రాగమంజరి. (ఇంగ్లీషు ననుసరించి తెలిగింపఁబడిన వింతగొలుపు నాటకము)	౦-	౮-	౬
※కళ్యాణకల్పవల్లి (96పుటలుగల మిక్కిలి రమ్యమైన నాటకము)	౦-	౯-	౦
ప్రహ్లాదనాటకము. (భక్తిప్రధానమయిన వచనరూపనాటకము)	౦-	౪-	౬
చమత్కారరత్నావళినాటకము.	౦-	౪-	౬
బ్రాహ్మవివాహము. (అతిబాల్యవివాహముల నష్టములను దెలుపు నాటకము)	౦-	౩-	౬
వ్యవహారధర్మబోధిని (న్యాయసభలలోని యత్నములను బోధించు నాటకము.)	౦-	౩-	౬
కౌతుకవర్ధని- (హాస్యప్రధానమయిన చిన్ననాటకము.)	౦-	౨-	౬
※హాస్యసంజీవని, మొదటిభాగము (వివేకవర్ధనిలోనుండితీసిప్రకటించిన హాస్యసంభాషణలు)	౦-	౪-	౬
హాస్యసంజీవని, రెండవభాగము (వివేకవర్ధనిలోనుండి తీసిప్రకటించిన హాస్యసంభాషణలు.)...	౦-	౪-	౬
※తర్కసిద్ధాంతమహాసభ, మూషకాసురవిజయము. (బొమ్మలతోనున్న హాస్యసంభాషణలు.)	౦-	౨-	౬
※మహారణ్యపురాధిపత్యము. (బొమ్మలతోనున్న విచిత్రమయిన కల్పితకథ)	౦-	౩-	౬
నీసువర్తకచరిత్రము. (షేక్స్పియరు నాటకమునుండి ద్విపదకావ్యముగా రచించిన ప్రథమద్వితీయాంకములు.)	౦-	౪-	౬

ఇంగ్లీషు ప్రహసనముల ననుసరించి వ్రాయఁబడిన వింతలయిన హాస్యనాటకములు.

	రు.	అ.	పై.
౧. అపూర్వబ్రహ్మచర్య ప్రహసనము.	౦-	౨-	౬
౨- విచిత్రవివాహ ప్రహసనము-	౦-	౨-	౬
౩- మహాబధిర ప్రహసనము-	౦-	౨-	౬.
౪- పునర్మరణ ప్రహసనము-	౦-	౨-	౬
౫- బలాత్కారగానవినోద ప్రహసనము-	౦-	౨-	౬
౬- కలహప్రియా ప్రహసనము-	౦-	౨-	౬
౭- మహామహోపాధ్యాయ ప్రహసనము-	౦-	౨-	౬
౮- యోగనిద్రా ప్రహసనము-	౦-	౨-	౬
౯- మహావంచక ప్రహసనము-	౦-	౨-	౬
౧౦- అసహాయశూర ప్రహసనము-	౦-	౨-	౬
అభాగ్యోపాఖ్యానము- (పద్యరూపముననున్న హాస్యప్రబంధము-)	౦-	౨-	౬
శుద్ధాంధ్ర నిరోష్ఠ్యనిర్వచన నైషధము- (అచ్చతెలుఁగు నలచరిత్ర పద్యకావ్యము-)	౦-	౪-	౬
*రసికజనమనోరంజనము- (అపరూపమయిన అచ్చతెలుఁగు శృంగార ప్రబంధము-)	౦-	౬-	౬
కవిరాజమనోరంజనము- (పురూరవశ్చరిత్ర, వింతయిన శృంగార ప్రబంధము-)	౦-	౯-	౦
మొల్ల రామాయణము.	౦-	౧౧-	౬
*ప్రభావతీప్రద్యుమ్నము-	౦-	౧౩-	౦
*పాంచాలీపరిణయము-	౦-	౬-	౬
ఇంద్రకిలాసము-	౦-	౪-	౬
బాలగోపాల తేటగీతములు-	౦-	౧-	౬
నీతిదీపిక- (బాలురకు మిత్రము చేయఁబడిన నీతిపద్యముల పుస్తకము-)	౦-	౨-	౬
స్త్రీ నీతిదీపిక- (బాలికలకు మిత్రము చేయఁబడిన నీతిపద్యముల పుస్తకము-)	౦-	౨-	౬
*చంద్రమతీచరిత్ర- (స్త్రీలకు మిక్కిలియుపయుక్తమైన నీతిబోధకపుస్తకము)	౦-	౪-	౬
సత్యవతీచరిత్రము- (స్త్రీలకు ఉపయుక్తమయిన కల్పితకథ-)	౦-	౪-	౬
సత్యసంజీవని- (స్త్రీలకు ఉపయోగించెడి నీతిబోధకమయిన కథ-)	౦-	౪-	౬
*సత్యద్రౌపదీ సంవాదము, మాతృపూజ & పితృపూజ- ...	౦-	౧-	
సంగ్రహవ్యాకరణము- (పరీక్షలకుపయోగించు సులభమయిన తెలుఁగు వ్యాకరణము-)	౦-	౫-	

ఈ క్రింది పుస్తకములు పదునాఱు షేక్స్పియరను మహాకవియొక్క నాటకకథల ననుసరించి వ్రాయఁబడిన మనోహరములయిన కథలు-

	రు-	అ-	పై-
౧- చమత్కారరత్నావళి-	౦-	౨-	౬
౨- కురంగేశ్వరవర్తకచరిత్రము-	౦-	౨-	౬
౩. కళావతీపరిణయము.	౦-	౨-	౬
౪. గయ్యాళినిసాదుచేయుట.	౦-	౨-	౦
౫. రఘుదేవరాజీయము.	౦-	౩-	౬
౬. చిత్రకేతుచరిత్రము.	౦-	౨-	౦
౭. సుమిత్రచరిత్రము.	౦-	౨-	౦
౮. దానకేసరివిలాసము.	౦-	౨-	౦
౯. సతీమణీవిజయము.	౦-	౨-	౦
౧౦- వైదర్భీవిలాసము-	౦-	౨-	౬
౧౧- *భానుమతీకళ్యాణము	౦-	౨-	౬
౧౨- *సరసజనమనోభిరామము-	౦-	౨-	౬
౧౩- కుమారద్వయవిలాసము-	౦-	౨-	౬
౧౪- ధర్మకవచోపాఖ్యానము-	౦-	౨-	౬
౧౫- *పద్మినీప్రభాకరము-	౦-	౨-	౬
౧౬- *మాలతీమధుకరము-	౦-	౨-	౬
శారీరశాస్త్రసంగ్రహము- (వైద్యులకును జనసామాన్యమునకును గూడ మిక్కిలి యుపయుక్తమై పటములతోఁ బ్రకటింపఁబడిన శరీరతత్వమును దెలుపు గ్రంథము-)	౧-	౧-	౦
ఆంధ్రకవులచరిత్రము, మొదటిభాగము-	౦-	౧౧-	౦
దేహారోగ్యధర్మబోధిని- (స్త్రీలకును పాఠశాలలకును అత్యంతోపయుక్తమయిన శరీరారోగ్య ధర్మములను బోధించుపుస్తకము-)	౦-	౪-	౬
ఉపన్యాసమంజరి- (మతవిషయకములును నీతివిషయకములు నైన చిన్న యుపన్యాసములు గలది-)	౧-	౬-	౬
ఆథర్వణకారికలు-(తెలుఁగువ్యాకరణమునుగూర్చిన సంస్కృతశ్లోకములు)	౦-	౨-	౬
ఆంధ్రతర్కసంగ్రహము- (అన్నంభట్టకృతమయిన తర్కసంగ్రహము తెలుఁగు-)	౦-	౧-	౬
కావ్యసంగ్రహము-	౦-	౨-	౦

ఈ క్రిందివి బ్రహ్మశ్రీ కందుకూరి-వీరేశలింగముగారిచే నప్పుడప్పుడు చేయఁబడుచువచ్చిన యుపన్యాసములు-

		రు-	అ-	పై-
౧-	వేశ్యాకాంతలయుపన్యాసము-	౦-	౨-	౯
౨-	అతిబాల్యవివాహము-	౦-	౨-	౦
౩-	విగ్రహారాధనము	౦-	౨-	౦
౪-	ఐకమత్యము-	౦-	౧-	౬
౫-	ఈశ్వరదత్తపుస్తకములు-	౦-	౨-	౦
౬-	దానములు-	౦-	౧-	౬
౭-	స్త్రీపునర్వివాహచరిత్ర-	౦-	౧-	౬
౮-	స్త్రీపునర్వివాహవిషయకోపన్యాసము-	౦-	౨-	౬
౯-	స్త్రీపునర్వివాహవిషయక ప్రథమవిజ్ఞాపనము.	౦-	౨-	౬
౧౦.	స్త్రీపునర్వివాహవిషయక ద్వితీయవిజ్ఞాపనము-	౦-	౨-	౬
౧౧-	స్త్రీపునర్వివాహ శాస్త్రసంగ్రహము-	౦-	౩-	౬
౧౨-	స్త్రీపునర్వివాహ వ్యాపారముయొక్క భూతవర్తమాన స్థితులు-	౦-	౧-	౬
౧౩-	సకాయకష్టకర్మలు-	౦-	౧-	౬
౧౪-	దేశీయమహాసభయు దానియుద్దేశములును-	౦-	౪-	౬
౧౫-	జన్మాంతరము-	౦-	౨-	౬
౧౬-	స్వయంకృషి-	౦-	౨-	౦
౧౭-	ఈశ్వరోపాసనము-	౦-	౨-	౬
౧౮-	శంకరాచార్యులు-	౦-	౧-	౬
౧౯-	హిందూమతములు-	౦-	౧-	౬
౨౦.	ప్రార్థన-	౦-	౧-	౬
౨౧-	మానుషధర్మము-	౧-	౨-	౦
౨౨-	విద్యాధికులధర్మములు-	౦-	౨-	౦

, నీతికథామంజరి అను ఈసపుకథలు ప్రథమభాగము- ఇంగ్లీషునుండి తెలుఁగుభాషకనుకూలముగా నీతిపద్యములతో వచనరూపముగ తెనిఁగింపఁబడి ౭౨ పటములతో ప్రకటింపఁబడినది- బాలురకును బాలికలకును జనసామాన్యమునకును మిక్కిలియుపయుక్తముగా నుండును.) ౦- ౯-౦

※ ఈగురుతువేసిన పుస్తకములు క్రొత్తగా ముద్రింపఁబడినవి- పదిరూపాయలకంటె తక్కువగాని మొత్తమునకు పుస్తకములుకొన్న పక్షమున నూటికి పది రూపాయలవంతున పుస్తకములధికముగా నియ్యఁబడును-

☞ పయిపుస్తకములు కావలసినవారు, గోదావరిజిల్లా, రాజమహేంద్రవరము శ్రీవివేకవర్థని ముద్రాక్షరశాల మేనేజరుగారికి వ్రాసితెప్పించుకొనవచ్చును-

G. B. NAIK & Co
BYCULLA, BOMBAY.

౭౫ వేలకు పైగ అమ్మకము చేయ డమయినవి.



యోగ్యతా పత్రిక లనే కములు గలవు.

విద్యుచ్ఛక్తి (యెలెక్ట్రిసిటి) తో చేయబడిన ఉంగరములు, చీలబిళ్ళలు మొదలగునవి మన్యపుజ్వరములు, దినజ్వరములు, గుల్మములు, దగ్గు, ఉబ్బసము, క్షయ, గుండెనొప్పి, నడుమునొప్పి, వాతనొప్పి, సంధివాతము, పక్షవాయువు, పిత్తజ్వరము, అతిమూత్రము, తలనొప్పి, చలచిత్తము, రక్తభేది, మూర్ఛ వగయిరా రోగములకు అంకుశమువలె గుణము నివ్వగలవని ప్రపంచమునం దెల్లరచే కొనియాడబడుచున్నవి. మరియు నివి మశూచి, విశూచి జాడ్యములకు కూడ పరమౌషధముగానుంటున్నవి.



వాయువనొప్పులు, వెన్ను నొప్పులు, ఊపిరినొప్పులు, స్త్రీలకు తరుచుగా సంభవించెడు రహస్య వ్యాధులకును, విద్యుచ్ఛక్తిచే చేయంబడిన పటకావల్ల నివర్తించును. చంటిపిల్లలకు, పండ్లు రోగములకు, విద్యుచ్ఛక్తితో చేయంబడినహారము ధరించుటవల్ల నివారణమగును.

ఈజీ లోహపు వుంగరం.	రు	౧-౮-౦	లోహపుచీలబిళ్ళ.	రు	౧-౪-౦
,, వెండివుంగరము.	,,	౩-౦-౦	వెండిచీలబిళ్ళ.	,,	౨-౦-౦
,, బంగారపు వుంగరం.	,,	౨౦-౦-౦	బంగారపుచీలబిళ్ళ.	,,	౨౨-౦-౦
,, లోహపు కమలము.	,,	౧-౮-౦	హారము.	,,	౧-౮-౦
,, లోహపు మణిబంధము	,,	౧-౮-౦	పటకా.	,,	౪-౦-౦

ప్యాకేజీఖర్చు యివ్వనక్కరలేదు. పోస్టుఖర్చు వేరుగనీయవలెను. ఒక్కసారి రకమునకు ౧౨ తీసికొనినయెడల ౧టి ఇనామియ్యబడును. వస్తువులువ్యాల్యూపేయెబిల్ పోస్టుద్వారా తెప్పించుకొనవచ్చును. ఉంగరములుకోరువారు వేళ్ళ కొలత నీయవలెను. ప్రతివస్తువుయందును G·B N· గురుతు లేనియెడల అవినిజమైనవికావు.

ఇతరస్థలములయందు యేజంట్లుకావలసియున్నారు.

☞ ఉత్తరములు యింగ్లీషునమాత్రమె వ్రాయవలెగాని తెలుగున వ్రాయకూడదు.

దరఖాస్తులు.